తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

29 సెప్టెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 109

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## వేర్పాటువాదం..రక్తపాతానికి చోటులేదు

- బీజేపీ పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు
- మూడో విడత ప్రచారంలో ప్రధాని మోడీ

జమ్మూ

తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. -మిగతా 2 లో



## మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

- పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,

మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల -మిగతా 2 లో



## హైడ్రా అంటే భద్రత..భరోసా

- హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

హైదరాబాద్, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి -మిగతా 2 లో



## అన్ని సేవలు కలిపి డీజీటల్ కార్డులు

- రేషన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన
- మహిళల పేరుతో జారీకి సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,

ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచిచారు. -మిగతా 2 లో



## నిర్మలా సీతరామన్‌పై కేసు నమోదు

- ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశం

బెంగళూరు :కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కోర్టు షాక్ ఇచ్చింది. ఎన్నికల బాండ్ల నేపథ్యంలో బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదు చేయాలని బెంగళూరులోని తిలక్ నగర్ -మిగతా 2 లో



## కాంగ్రెస్‌లో బీసీలకు పెద్దపీట

- త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,

భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే ఏఐసీసీ పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలు -మిగతా 2 లో

## పేదలకు న్యాయం దక్కేలా చూడండి

- న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు
- నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము



హైదరాబాద్,

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి -మిగతా 2 లో



## కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

- హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే
- కేంద్రమంత్రి బండి సంజ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,

చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన -మిగతా 2 లో

# వేర్పాటువాదం.. రక్తపాతానికి చోటులేదు

(మొదటి తరువాయి)

మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు. 2016 సెప్టెంబర్ 18న భారత్ చేపట్టిన సర్జికల్ దాడులను ప్రధాని గుర్తుచేస్తూ, సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము విస్పష్టమైన సందేశం ఇచ్చామని, ఇది న్యూ ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదని చాలా స్పష్టంగా తెలియజేశామని అన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపెట్టమని ఆర్మీని నిలదీస్తోందని ప్రధాని విమర్శించారు. కాగా, అక్టోబర్ 1న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తుది (మూడవ) విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

# అన్ని సేవలు కలిపి డీజీటల్ కార్డులు

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలన్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిర్మలా సీతరామన్‌పై కేసు నమోదు

(మొదటి తరువాయి)

పీఎస్ పోలీసులను ప్రత్యేక న్యాయస్థానం ఆదేశించింది. ఈ ఆరోపణల కారణంగా జ్ఞానదికార్ సంఘర్ష పరిషత్ సంస్థ సహ అధ్యక్షుడు అదర్ష్ అయ్యార్ తిలక్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదు స్వీకరించేందుకు తిలక్ నగర్ పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గతేడాది ఏప్రిల్‌లో చట్టసభ ప్రతినిధుల కోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఈ పిటిషన్‌పై శుక్రవారం కోర్టు విచారణ చేపట్టింది. అందులోభాగంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను అక్టోబర్ 10వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఈడీ ఉన్నతాధికారులు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కర్ణాటక బీజేపీ అగ్రనేతలు నళిని కుమార్ కతీల్, విజయేంద్రలకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

(మొదటి తరువాయి)



ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

# హైడ్రా అంటే భద్రత..భరోసా

(మొదటి తరువాయి)

ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడించారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెక్ట్ ఉద్దేశ్యం.. వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన.. ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అమీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని.. పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని.. పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు.సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రాను భయంగా చూపొద్దు.. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు.

# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

(మొదటి తరువాయి)

ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చనిపోయిందన్నారు. ఇవ్వన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు.హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడైనా రావచ్చుని, తాము మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో చెరువులు,నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. నగర వ్యాప్తంగా వేలాది ఇళ్లను ఇప్పటికే నేలమట్టం చేసింది. దీంతో లక్షలాది మంది బాధితులుగా మారారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలను కలిసి.. తమ గోడు చెప్పుకునేందుకు వారంతా శనివారం ఉదయం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్‌రావుతోపాటు సబితా ఇంద్రారెడ్డికి వారు.. తమ గోడు వినిపించారు. ఈ సందర్భంగా వారి ఆవేదన విన్న హరీశ్‌రావు కాస్తా ఎమోషనల్ అయ్యారు. బీఆర్ఎస లీగల్ సెల్ మీకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బాధితులకు వారు హామీ ఇచ్చారు.

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

(మొదటి తరువాయి)



అన్నారు. స్వాతంత్య్ర పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానం గా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరం అని అన్నారు . భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రములో , ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నది అని తెలిపారు . దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు .మహాత్మా గాంధీ ,డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ,కరుణ వృత్తి పర నైపుణ్యాల సమ్మేళనం ఆ మహా మానవులు అందించిన సూత్రమని అన్నారు . సున్నితత్వం న్యాయబద్ధతఅనే రెండు గుణాల కలయికగా ఆ మహా నాయకులు ఉండినారు అని ఆమె కొనియాడారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం ఆ విలువలను పాటించాలి అని ఆమె చెప్పారు . మన రాజ్యాంగ విలువ లో కీలకమైన సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలని పట్టభద్రులకు ఆమె సూచించారు . నిజాయితీ, ధైర్యం విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులు గా నూతన స్నాతకులుఉండాలని ఆమె కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలిక విద్యార్థులు పతకాలు బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అధ్యక్షుడు ముర్ము తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యాసంస్థల్లో బాలికా విద్యార్థులు మంచి ప్రతిభను చూపుతున్నారు అనిఆమె అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శన తో మనల్ని గర్వపడేలా చేస్తున్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం,సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదు అన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు , బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లో బీసీలకు పెద్దపీట

(మొదటి తరువాయి)

ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ బాధితుల కన్నీళ్లు హరీష్ రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోందన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని స్పష్టం చేశారు.

# తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**-సిపిఎం డిమాండ్**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలని తుర్కపల్లి నుండి మొగిలిపాక వరకు తుర్కపల్లి నుండి పల్లెర్ల వరకు మెటల్ రోడ్డును నిర్మాణం చేయాలని,తుర్కపల్లి-తిమ్మాపురం గ్రామాల మధ్య అద్వాన్నంగా మారీన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం నాయకులు సల్ల ఐలయ్య అధ్యక్షతన సిపిఎం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన బాలరాజు,రాజయ్య స్వామి లు మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక ఒకపక్క వలిగొండకు మరో పక్క ఆత్మకూరుకు వెళ్లడానికి గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు వెంటనే నూతన బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా తుర్కపల్లి నుండి మొగిలిపాక వరకు అధ్వానంగా మారిన మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా మార్చాలని తుర్కపల్లి నుండి తిమ్మాపురం వరకు అధ్వానంగా మారిన బీటి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు తుర్కపల్లి నుండి సర్వేపల్లి వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన మెటల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని తుర్కపల్లి నుండి పల్లెర్ల వరకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు గ్రామంలో అర్హులై రేషన్ కార్డు లేని పేదలందరికీ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ధాన్యానికి క్వింటాల్ కు 3000 రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం శాఖ కార్యదర్శి వెల్మకన్నె బాలరాజు మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ నాయకులు పలుసం స్వామి, రాధారపు మల్లేశం, బద్దం మల్లారెడ్డి,సల్ల రాజయ్య,పలుసం మచ్చగిరి, ముంతస్వామి, తుమ్మల నర్సిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, పలుసం చంద్రమౌళి, వట్టిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.నూతన కార్యదర్శి,సహాయ కార్యదర్శి ల ఎన్నిక మహాసభ అనంతరం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా పలుసం స్వామిని,సహాయ కార్యదర్శి గా తుమ్మల నర్సిరెడ్డిలను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.

## దళిత జర్నలిస్ట్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా రత్నకుమార్



పినపాక/తరంగాలు

తెలంగాణ రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27 రవీంద్ర భారతి లో దళిత జర్నలిస్టుల ఫోరం చైతన్య సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అక్కరపు రత్నకుమార్ ను నియమించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాష పోగు జాన్ రాష్ట్ర కమిటీ .. రత్నకుమార్ గత రెండు సంవత్సరాలుగా దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు .ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన రత్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో కమిటీలు వేసి దళిత జర్నలిస్టులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతానని దళిత జర్నలిస్టు ఫోరం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు . నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి రాజు వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఆత్మకూరు(ఎం)లో ఉచిత మెగా వైద్య శిబిరం

**-మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో**



తరంగాలు, ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నేడు(ఆదివారం రోజు)ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుంది.మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగానే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తుమ్మల మురళీధర్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరుగుతుంది. ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరని ఆత్మకూరు(ఎం) మండలా ప్రజానీకానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మండల ప్రజలకు తెలియజేసారు.

## మార్కెట్ చైర్మన్ కు శుభాకాంక్షల వెల్లువ



తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులు అయిన కల్వల మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డినీ వారి స్వగ్రామం అయిన కల్వల లో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.వారికి మిఠాయి పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే కేసముద్రంలోని పత్రిక విలేకరులు కందుకూరి రాజు చారి,మిట్టగడుపుల మహేందర్,మంద విక్రమ్ లు మార్కెట్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దుష్ప్రచారం ఇకనైనా ఆపండి




తరంగాలు, ఆలేరు ఆర్సీ:

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పై కూటమి ప్రభుత్వం చేసిన కుట్ర రాజకీయాలకు నిరసనగా ఆదివారం రోజు తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు మాజీ టిటిడి లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ వడ్లోజువెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడ్డాక 100 రోజులు పూర్తయిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ ఒక్కొక్కటిగా చేస్తూ అందులో భాగంగానే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డుపై కల్తీ జరిగిందని విమర్శిస్తూ అందుకు బాధ్యులు గత ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బురద జల్లడం విడ్డూరంగా ఉంది అని ఆయన అన్నారు. అలాగే తిరుమల క్షేత్రం వివరాలపై లడ్డు ప్రసాదం పై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల దర్శనంపై ప్రభుత్వ అధికార పక్షం చేస్తున్న దుష్ప్రచారం ఇకనైనా ఆపాలని వడ్లోజు వెంకటేష్ ఆరోపించారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమినేతలు రాజకీయ ప్రయోజనాల కోసం రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు సురవి వెంకటేష్ గౌడ్, కౌకుంట్ల రాజశేఖర్ రెడ్డి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థులు

**-రాష్ట్రస్థాయి కి ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ఇన్చార్జి కరస్పాండెంట్ పుల్లారావు, ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు.**



పినపాక/తరంగాలు

జిల్లాలోని కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో శుక్రవారం నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడలలో గ్రేస్ మెషిన్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచి సత్తా చాటారు.కబడ్డీలో వడ్లకొండ రామ్ చరణ్,లక్ష్మణ్ తేజ అన్నదమ్ములు, షాట్ పుట్ లో కొమరం సన్నీని రాష్ట్రస్థాయి జూనియర్ క్రీడలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కరస్పాండెంట్ కొమ్మునూరి పుల్లారావు, ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి రాష్ట్ర స్థాయి నుంచి నేషనల్ స్థాయికి వెళ్లే విధంగా కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రేస్ మిషన్ స్కూల్ వార్డెన్ సామెల్, పిఈటి వెంకట్, భాస్కర్, సురేష్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు అభినందనలు తెలిపారు.

## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి స్వామి చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి యొక్క కుటుంబ సభ్యులకి,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారునికి దక్కిన అరుదైన గౌరవం



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తించాలని చేసిన పోరాటంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరు సంవత్సరాల నుండి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షునిగా సమర్ధవంతంగా బాధ్యతను నిర్వహిస్తున్న సంగిశెట్టి క్రిస్టఫర్ ను రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం గుర్తింపు పత్రం సన్మాన ప్రశంస పత్రం అందుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో సంగిశెట్టి క్రిస్టఫర్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, చెరుకు సుధాకర్ గౌడ్ తో 29 రోజులు నల్గొండ జిల్లా జైల్లో జైలు జీవితం గడిపారు.

## యూత్ కాంగ్రెసు ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి



తరంగాలు, ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో యూత్ కాంగ్రెసు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్, ఆలేరు 6వ వార్డ్ యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, ముక్క వికాస్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయండి



తరంగాలు, ఆలేరు ఆర్సీ:

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రెండు ఐఎఫ్టియు ల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న చలోహైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను శుక్ర వారం టంగుటూరు గ్రామ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టంగుటూరు గ్రామ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను,3నేరచట్టాల సవరణలను రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని,కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్,స్కీం కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని,హమాలీ, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎలగందుల సిద్ధులు నల్ల నర్సింగరావు మారుజోడు చంద్రయ్య కట్టా మోహన్ రెడ్డి కల్లేపు నరసింహులు నిమ్మల సారయ్య భూపల్లె ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు, దసరా ఉత్సవాల కోసం డీఎస్పీ రాజశేఖర్ రాజు, బత్తుల లక్ష్మారెడ్డికి ఆహ్వానం





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

విశ్వహిందూ పరిషత్ మరియు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు మరియు దసరా ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు యడవెళ్ళి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తం రెడ్డి ఇతర ముఖ్యులతో కలిసి గౌరవ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని మరియు డీఎస్పీ రాజశేఖర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "హిందూ సాంస్కృతిక ఉత్సవాలు మన సంప్రదాయాలకు ప్రతీక. విశ్వహిందూ పరిషత్ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి," అని అన్నారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, "సామాజిక సమైక్యతకు పునాది ఈ ఉత్సవాలు. హిందూ ఉత్సవ సమితి వంటి సంస్థలు ప్రజల మధ్య సాంస్కృతిక విలువలను చాటి చెప్పడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సమితుల ప్రతినిధులు, యథావిధిగా ప్రజలు పాల్గొని ఉత్సాహపడ్డారు. ఉత్సవాల ప్రారంభానికి ముఖ్య అతిథులు సిద్ధంగా ఉండటంతో హిందూ సమాజంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

# దళారుల చేతుల్లో అన్నదాత

**-ఎరువుల అమ్మకాలలో ఫెర్టిలైజర్స్ యజమానుల ఇష్ట రాజ్యం**

**-ఎక్కువ ధరకు అమ్ముతున్న ఫెర్టీలేజర్ షాపు యజమానులు**

**-వేరే వాళ్ళ సర్టిఫికెట్స్ తో లైసెన్స్ ఒకరి పేరు మీద... షాప్ మరొకరి పేరు మీద మండలం లో పలు ఫర్టీలేజర్ షాపులు**

**-పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు**





**పినపాక/తరంగాలు**

ముందు చూస్తే నుయ్యి... వెనుక చూస్తే గోయి అనే పరిస్థితిలో ఉన్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఎరువులపై నిలువు దోపిడి అధిక ధరల వలన ఫెర్టిలైజర్స్ షాపుల ఆగడాలను భరించలేకపోతున్నమని రైతులు కన్నీటి పర్యంతంగా విలపిస్తున్నారు. .. పినపాక మండలం లో ఎక్కువ శాతం చదువుకొని గిరిజన రైతులు నిస్వార్థంగా భూమిని నమ్ముకొని చమటను ధారపోసి పంటలు పండించే రైతులకు సున్నం పెడుతున్నారని , రైతుల నడ్డి విరుస్తున్నారు . ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు తమ స్వార్థం కోసం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతూ కోట్లకు కోట్లు కూడగట్టుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొమ్ము ఒకడిది సోకు మరొకరిది అన్నట్లుగా పినపాక మండలంలో ఫెర్టిలైజర్ షాపులు నడిపిస్తున్నారు. కానీ నిజానికి లైసెన్స్ ఒకరి పేరు మీద వ్యాపారం చేసేది మరొకరు. ఎటువంటి అర్హత అవగాహన అనుభవం లేకుండానే రైతులకు చీడ పురుగు నివారణకు ఇవ్వవలసిన మందులు ఇవ్వకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రైతులను మాయ మాటలు చెప్పి అధిక లాభాల కోసం కక్కుర్తి పడి షాప్ లో ఉన్న ఫెస్టి సైడ్స్ మందులను రైతులకు అంటబెట్టి రైతులను మోసం చేస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు. పినపాక మండలం పూర్తిగా ఏజెన్సీ కావడం తో ఇక్కడ నివసించే అమాయక గిరిజన రైతులు చదువుకొని తనానిన్ని ఆసరాగా చేసుకుని ఫర్టిలైజర్ షాపు యజమానులు ఆడిందే ఆటగా,పాడిందే పాట గా గిరిజన రైతుల శ్రమను నిలువు దోపిడి చేస్తున్నారు. సాధారణంగా యూరియా ఒక బస్తా కి 269 రూపాయలకు అమ్మవలసి ఉండగా పినపాక మండలం లో మాత్రం 400పైగా అమ్ముతూ అదనంగా 140 రూపాయలు ఒక్కో బస్తా పై నిలువు దోపిడి చేస్తున్నారు.. డిఏపి బస్తా 1350 అమ్మవలసి ఉండగా1500 వరకు అమ్ముతున్నారు. 20-20-0-13 1250,ఉండగా 1350 వరకు తీసుకుంటున్నారు గడ్డి మందు తెలంగాణ రాష్ట్రంలో నిషేధించనప్పటికి 350 ఉండగా 750రూపాయలకి దండుకుంటున్నారు. పొటాషియం 1150ఉండగా 1700 వరకు అమ్ముతున్నారు. అధిక ధరలే కాకుండా అప్పు తీసుకున్నప్పటి నుండి అదనంగా వడ్డీ వేస్తూ అమాయక గిరిజన రైతుల శ్రమను నిలువు దోపిడి చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని తమ ఆవేదన వెళ్ళ బుచ్చుకుంటున్నారు. అధికారులు కాసులకు కక్కుర్తిపడి ఫర్టీలేజర్స్ షోపుల పై చర్యలు తీసుకున్న రోజులు లేవని వారు విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు లైసెన్స్ వేరే వాళ్ళ పేరు తో వ్యాపారాలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు..

## పట్టా పగలే యదేచ్ఛగా ఇసుక

# అక్రమ రవాణా చోద్యం చూస్తున్న అధికారులు


**-లోకల్ కాంట్రాక్టర్లకు ఓ న్యాయం నాన్ లోకల్ కాంట్రాక్టర్లకు ఓ న్యాయమా**

**-ప్రజల అవసరాలకు ఇవ్వని ఇసుక ను సిసి రోడ్ల నిర్మాణ కాంట్రాక్టర్లకు ఎలా ఇస్తున్నారని ప్రశ్నిస్తున్న ప్రజలు**

**-సీసీ రోడ్లకైతే ఇసుక అనుమతులు వద్దా!**

**-మోత్కూర్ పట్టణ ప్రజలకు మాత్రం అనుమతుల ఇది ఎక్కడి న్యాయం అంటున్న ప్రజలు**

**-పట్ట పగలు అధికారుల ఉండగా ట్రాక్టర్లతో ఇసుక రవాణా**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెంలో సీసీ రోడ్లకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గత మూడు రోజుల నుండి రాత్రిపూట ఎండ్లబండ్లతో దోబి ఘాట్ వద్ద డంప్ చేసి ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు. ఇసుకను రవాణ చేస్తుంది లోకల్ కాంట్రాక్టర్లు కావడంతో ఇలా యథేచ్ఛగా పర్మిషన్లు లేకుండా తరలించడం జరిగుతుంది. మున్సిపాలిటీలో డ్రైనేజీ,రోడ్ల పనులు జరుగుతున్నాయి వీటికి మాత్రం ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకుని మూసి వాగు నుండి ఇసుక రవాణ చేసి పనులు చేస్తున్నారు. ఎమ్మార్వో రాంప్రసాద్ వివరణ: మోత్కూర్ బిక్కురు వాగు హైకోర్టులో పిటిషన్ ఉన్న కారణంగా నేను ఎవరికి ఏలాంటి పర్మిషన్ ఇవ్వలేదు ఎవరైనా అలాగే ఇసుక అక్రమ రవాణా చేస్తే పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వండి తెలిపారు. మోత్కూర్ ఎస్ ఐ నాగరాజు వివరణ : మోత్కూర్ బిక్కురు వాగు నుండి ఇసుక దోబీ ఘాట్ వద్దకు ఎడ్లబండ్లతో తోలుకోస్తూ అక్కడ డంప్ చేస్తున్నారని సమాచారం వచ్చిందని వెంటనే మోత్కూర్ మేనేజర్( మున్సిపల్ కమిషనర్)ను అడగా వారు మాకు లెటర్ పంపుతాము అని చెప్పారు. కానీ ఇప్పటి వరకు ఏలాంటి లెటర్ మాకు ఇవ్వలేదు అని తెలిపారు.

## విద్యార్థి దశ నుండే ఉద్యమాల బాట బట్టిన శ్రీనివాస్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన మారగోని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ జేఏసీలో కీలకపాత్ర పోషించి జైలు జీవితం గడిపిన చరిత్ర కలదు శ్రీనివాస్ గౌడ్ ఉద్యమకాల ఫోరంలో గత మూడు సంవత్సరాల నుండి మండల అధ్యక్ష బాధ్యతలు చేపట్టి మండలంలో ఉద్యమకారులు ఏకం చేసిన చరిత్ర కలదు శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. చేతుల మీదుగా శనివారం ఘనంగా సన్మానించి అతనికి గుర్తింపుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తాను ఉద్యమకారుల సమస్యలపై ఫోరం ఏ బాధ్యత అప్పజెప్పిన నా వంతుగా పనిచేశానని ప్రశంస పత్రం సన్మానం చేయడం పట్ల ఆయన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేట్ శక్తులకు పాలకులు దాసోహం

**-ఎస్ కే యం ఆధ్వర్యంలో కార్పొరేట్ శక్తుల వ్యతిరేక దినం**




**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు దాసోహం అయి దేశ సంపదను దోచిపెడుతూ విధానాలను రూపొందిస్తున్నారని ఎస్కేయం రాష్ట్ర జిల్లా నాయకులు గోనె కుమారస్వామి,సోమిడి శ్రీనివాస్,మహమ్మద్ ఇస్మాయిల్,రాచర్ల బాలరాజు, ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రోజు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపుమేరకు భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద కార్పొరేట్ శక్తుల వ్యతిరేక దినం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించే రైతన్నలు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఆదుకొని ప్రభుత్వాలు ఎలాంటి కాయకష్టం చేయని కార్పొరేట్ వర్గాలకు మాత్రం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని రాయితీలుగా ప్రకటిస్తూ విధానాలు రూపొందిస్తూ సేవ చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. రైతులకు మద్దతు ధర,రుణ విముక్తి చట్టాలను చేయాలని మార్కెట్ దోపిడిని అరికట్టాలని పోరాడుతుంటే పట్టించుకోకుండా పెట్టుబడుదారులకు అనుకూలమైన నల్ల చట్టాలను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రైతు వ్యతిరేక చట్టాలను ప్రభుత్వాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల నాయకులు సుంచు జగదీశ్వర్ ఎగ్గని మల్లికార్జున్ రవి కొమురయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టు గా ఉద్యమకారులను ఆదుకోవాలి

**-వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఉద్యమకారులు**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :**

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 గజాల నివాసస్థలం ,గౌరవ వేతనం,స్వాతంత్ర్య సమరయోధులు గా గుర్తించడం,అమరులైన ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం మరియు పరిహారం,అర్హులైన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం తదితర హామీల అమలుకోసమై సిఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో సెక్రెటేరియట్ లో కలిసి మెమొరాండం సమర్పించడం జరిగింది. అందుకు గాను వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి,మీ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో మహబూబాద్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసిన ఉద్యమకారుడు,కళాకారుడు తరాల సంపత్ ని సన్మానించారు. వేం నరేందర్ రెడ్డి స్పందనతో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చాగంటి కిషన్,గౌరవ అధ్యక్షులు మాంకల కట్టమల్లు,ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్,కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్,గుగులోత్ దస్రు నాయక్,కన్నె యాకయ్య,జాటోత్ హరీష్ నాయక్, గంధసిరి సోమన్న, దార్ల రామ్మూర్తి,దండు శ్రీను, బండారు గోపి,పింగిళి శ్రీనివాస్,మహ్మద్ అంకూస్,జనిగెల పరమేశ్వర్, బాల్ మోహన్,నాయిని స్వామి,ఏల్పుగొండ మధుకర్,అమరాజు శ్రీనివాస్,ఒర్రె యాకన్న,సోమారపు వెంకటయ్య,వేం నరసింహ రెడ్డి,గుగులోత్ నరేష్,మాలోత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు...



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ హౌసింగ్ బోర్డులోని నేతాజీ హై స్కూల్ లో శనివారం భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజు జయరాజు మరియు మరో కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో అమరుడైన భగత్ సింగ్ వంటి స్వాతంత్ర సమరయోధుల జీవన గాథలను చదివి స్ఫూర్తి పొందాలి" అని విద్యార్థులకు తెలిపారు. చేగొండి మురళి యాదవ్ మాట్లాడుతూ, "భగత్ సింగ్ ఒక విశిష్ట వ్యక్తి, యౌవన దశలోనే దేశసేవకు అంకితమై, బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచి తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది యువతకు ప్రేరణగా నిలిచింది. దేశ స్వాతంత్రం కోసం చేసిన అలుపెరుగని పోరాటం, ఆత్మవిశ్వాసం ప్రతి భారతీయ యువకుడికి ఆదర్శం" అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా నాయక్, నూరి అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, నందిని తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు భగత్ సింగ్ పోరాటాన్ని గమనించి, ఆత్మవిశ్వాసంతో దేశ సేవలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

# కుల జన గణనకై ప్రచారోద్యమాన్ని నిర్వహించుదాం

**-హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం.**
**-సీపీఐ (ఎంఎల్) న్యూడెమో కేసముద్రం,తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శివారపు శ్రీధర్**




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :** మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలకై పోరాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన కుల జన గణనకై గ్రామాలలో ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తూ,దేశంలో బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేసముద్రం,తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుల నిర్మూలన ఆచారాత్మక కార్యక్రమం సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేసముద్రం,తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శివారపు శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశంలోని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ నిర్మూలన కోసం మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావం సందర్భంగా దేశంలోని హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని కుల,లింగ వివక్షత దేశంలోని లౌకికవాదానికి,ప్రజాస్వామానికి వ్యతిరేకమని వాటి నిర్మూలన కోసం 1873 సెప్టెంబర్ 24న పూణేలో మహాత్మ జ్యోతిబాపూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించారన్నారు.దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దళితులపై,ఆదివాసీ,ముస్లిం మైనారిటీ ప్రజలపై తీవ్రమైన దాడులు చేస్తున్న వారిని శిక్షించకుండా ప్రజలను పక్కదారి విధంగా వ్యవహరిస్తూ పరిపాలనను కొనసాగిస్తున్నారని వారు అన్నారు.దళిత మహిళలపై అత్యాచారాలు హత్యలు,దాడులు పెట్రేగిపోతున్న వాటిని అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని అన్నారు.రాష్ట్రంలో కుల జన గణన పై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు, బట్ట మేకల రాజు, ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎస్ కే జిలాని,సకినాల ఐలయ్య,ప్రవీణ్, యాదయ్య, సురేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి పేల్చిన అసలు సూత్రధారులు ఎవరు

**-ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన వారు ఎవ్వరైనా సరే శిక్ష పాడాల్సిందే**
**-తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకుడు, సిద్దు**





**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్** చెన్నూర్ పట్టణంలోని శనిగ కుంట చెరువు మత్తడిని పెల్చింది ఎవరని, జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకుడు సిద్దు అన్నారు, ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ.. చెన్నూర్ పట్టణంలో ఇలా బాంబులు పెట్టి చెరువులను పేల్చడం అనేది దారుణం అని పేలుళ్ల సంబందించిన వారు ఎంతటి వారు అయినా సరే శిక్ష పాడాలిసిందే అని ఆయన డిమాండ్ చేశారు. చెరువులో నీరు లేక రానున్న రోజుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం లేకపోలేదని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. లేని యెడల జరిగిన సంఘటన పూర్తి వివరాలను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని, హెచ్చరించారు. మత్తడిని బాంబులు పెట్టి ధ్వంసం చేసిన అస్సలు దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకుడు సిద్దు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఉదయ్ కుమార్, శ్యామ్ కే, రాజు సింగరపు, అప్పల తిరుపతి, విజయ్ కుమార్, సాయికుమార్, క్రాంతి కుమార్, అన్వేష్, లక్ష్మణ్ చారి, దేవేందర్ గౌడ్, అజయ్ కుమార్, నవీన్ కుమార్, రాకేష్ కుమార్, మరియు తదితరులు పాలుగోన్నారు.

## నిదుర పో బొడ్డమ్మ నిదురపోవమ్మా

**-అర్పణపల్లి గ్రామంలో బొడ్డమ్మ వేడుకలు**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామంలో శుక్రవారం రోజున బొడ్డమ్మ పండుగ అర్పణపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బొడ్డమ్మ ఉత్సవాలు ఆరవ రోజు ఘనంగా నిర్వహించారు. బొడ్డెమ్మను అలంకరించిన తర్వాత బొడ్డమ్మ కోలాటం, పాటలు పాడుతూ, బొడ్డెమ్మ పాటలు మహిళలు యూవతులు 8 గంటల వరకు బొడ్డమ్మ ఆటపాటలతో ఆడపడుచులు ఆడుతున్నరు.. అనంతరం బొడ్డమ్మ ను నిద్ర పుచ్చుట నిద్రపో బొడ్డెమ్మ నిద్రపోవమ్మా నిద్రకు నూరేళ్లు నీకు వెయ్యి ఏళు ్ళ పాలిచ్చే తల్లికి బ్రహ్మ వెయ్యి ఏళ్ళు నిన్ను కన్న తల్లికి నూరేళ్లు నిద్రపోవబడ్డమ్మ నిద్రపోబడ్డమ్మ అంటూ పాటలు ఫాడి నిద్రపుచ్చారుఈ కార్యక్రమంలోమహిళాలు, చిన్నారులపాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా బీసీ మహా సదస్సు నిర్వహించడం జరిగింది



**కల్వకుర్తి తరంగాలు** ఈరోజు కల్వకుర్తిలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా బీసీ మహా సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సభకు అధ్యక్షుడిగా బీసీ మహాసభ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బీసీ నాయకురాలు దాసరి ఉష గారుకల్వకుర్తి బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు రాజేందర్ ప్రధాన కార్యదర్శి పాయిలా గోపాల్ రమేష్ చారి సదానందం సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అంబటి మహేందర్ రెడ్డిం





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :** కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం గ్రామంలో సంస్తాగతంగా పార్టీని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అందరం కలిసికట్టుగా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడి దాడులు చేయించడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై కేంద్రంలో ఉన్న బిజెపి కుట్రపూరితంగా వ్యవహరించడం సరైనది కాదని ఈ సందర్భంగా హితువు పలికారు.ఈ విధానాలు మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,లింగాల నేతాజీ,జన్ను కట్టయ్య,ఇనుముల కర్ణాకర్,ఆరిద్రపు కుమారస్వామి,పోతుల రవి,మందుల కృష్ణమూర్తి, లాకావత్ బాలు నాయక్,కుమ్మగిరి మంజుల,భోగం రమాదేవి,సామల శ్రీనివాస్,కొనకటి మహేందర్,కొడారి నాగేంద్రబాబు,కడారి అజయ్,కాసు సతీష్,వేల్పుగొండ ఏలియా,సంఘ రమేష్, బానోతు రవి,కొనకటి యాకన్న,సింగిరెడ్డి వెంకటరెడ్డి, కుసుమ సాంబమూర్తి,సింగిరెడ్డి కృష్ణ,కొనకటి ఐలయ్య,కుక్కమూడి సురేష్,దేవానందం,వంతడుపుల సమ్మయ్య పాల్గొన్నారు.

## తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి నీటి విడుదల

**-చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
**-సంతోషం వ్యక్తం చేసిన ఆలేరు నియోజకవర్గ రైతులు, ప్రజలు**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీటిని విడుదల చేశారు. ముందుగా తపాస్ పల్లి రిజర్వాయర్ ని సందర్శించి, ఆలేరు నియోజకవర్గనికి వచ్చేటటువంటి నాగపూర్ కాల్వ వద్ద నీటిని విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ రైతులు, ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకి,ఉత్తమ్ కుమార్ రెడ్డికి,కోమటిరెడ్డి వేంకట రెడ్డికి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గ రైతులు, ప్రజలందరి తరపున, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో... 350 మందికి ఆహారం, వాటర్ పంపిణీ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన లోకదాలత్ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలు, పట్టణానికి చెందిన కక్షదారులు తమ కేసులలో రాజీ పట్నం కోసం హాజరయ్యారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వారి కోసం నిర్వహించిన ప్రత్యేక ఏర్పాట్లు ప్రజలందరికీ సౌకర్యం కల్పించాయి.లైన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో, లైన్స్ క్లబ్ అధ్యక్షులు లింగయ్య , జనరల్ సెక్రటరీ బియ్యం నాయుడు, రాష్ట్ర రైస్ మిల్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ , సమన్వయంతో కోర్టు జడ్జి చేతుల మీదుగా పులిహోర ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ సుమారు 350 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ మెంబర్స్ మాధవ రెడ్డి, గుండా గోపాలకృష్ణ, బాల శ్రీనివాస్ నాయుడు, సాదినేని శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి వారందరి కృషి ప్రశంసనీయంగా నిలిచింది.

## ఎరువుల డీలర్ స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలి

**-వ్యవసాదికారి అధికారి వెంకన్న**





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** శనివారం మండల వ్యవసాధికారి కేసముద్రం బి.వెంకన్న కేసముద్రం విలేజ్ పరిధిలో ఉన్న వ్యవసాయ సహకార కేంద్రమును సందర్శించి పి ఓ ఎస్ మిషన్ బాలన్స్,గోదాం బ్యాలెన్స్,స్టాక్ రిజిస్టర్లు,ఇన్వాయిస్లు,బిల్ బుక్కులు తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ నిర్వాహకులు రైతులకు,విధిగా బిల్లులు ఇవ్వాలని,ఆధార్ కార్డు మీద మాత్రమే ఎరువులు సరఫరా చేయాలని,స్టాక్ బోర్డులు మైంటైన్ చేయాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని,సంబంధిత స్టాకు వివరాలను ప్రతిరోజు మండల వ్యవసాధికారికి తెలియజేయాలని వారు కోరారు.ప్రతి డీలరు ఎరువుల చట్టం 1985 ప్రకారం వ్యాపారం చేసుకోవాలని,ప్రతి రైతు తమకు కావలసిన ఎరువులను ఆధార్ కార్డు తీసుకువెళ్లి ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని వారు తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI : TELTEL / 2022 / 83463

# ఇచ్చిన హామీలను అమలు జరపడంలో
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం





**-బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తు ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నది.**
**-రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది.**
**-తక్షణమే రూ:2 లక్షల రుణమాఫీ చెయ్యాలి.**

**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
సిపిఎం చెన్నూర్ ఏరియా మహాసభ కావేరి రవి, బోండ్ల సరిత అధ్యక్షతన చెన్నూర్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా పైళ్ల ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు. సంకెరవి జిల్లా కార్యదర్శి గార్లు హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. లేదా ఇల్లు నిర్మాణానికి పది లక్షల రూపాయలివ్వాలి. విద్య,వైద్యం ప్రతి ఒక్కరికీ అందించే విధంగా చూడాలి, ప్రతి ఒక్క విద్యార్థికి చదువు అందించే బాధ్యత ప్రభుత్వాలదే, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పించాలి, రైతులకు రెండు లక్షలు ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, గ్రామాలలో రోడ్లు, కాల్వలు నిర్మించాలని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. పోడు సాగు భూములకు హక్కు పత్రలివ్వాలి, పారేస్తూ శాఖ దౌర్జన్యాలు నిలిపి వెయ్యాలి. చెన్నూర్ ప్రాంతంలో కుల వివక్షత కొనసాగుతుంది. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నా బీజేపీ వైఖరిని ఎండగట్టాలి. చెన్నూర్, భీమరం, కోటపల్లి అనంతరం చెన్నూర్ ఏరియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా బోడంకి చందు, కమిటీ సభ్యులు కావేరి రవి, బోండ్ల సరిత, సిడం సమ్మక్క, కరీంబి, ఆత్రం శ్రావణ్ కుమార్, రాతిపల్లి నగేష్, నాగజ్యోతి, ఉమారాణి, జే.మరయ్య, పేదం పద్మ, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాయిరాలా రాములు, తాండ్ర అనిల్ బండారి రాజేశ్వరి, రేణుక, యామిని, రమాదేవి, సహన, మధు, కుమార్, లక్ష్మి, బుధక్క, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఎన్నిక



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
పర్వతగిరి మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం ఆవరణలో కొల్లూరి నాగరాజు అధ్యక్షతన జర్నలిస్టుల సమావేశం నిర్వహించ నైనది. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించి తీర్మానం చేసుకోనైనది. అలాగే నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోనైనది. గౌరవ అధ్యక్షులుగా కొల్లూరి నాగరాజు, అధ్యక్షులుగా ముదరకోళ నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎండి అజీమ్,కర్మిల్లా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్ కుమార్,సహా కార్యదర్శి మునిగే శ్రీకాంత్, కోశాధికారి నాగుల రాజు, ముఖ్య సలహాదారులు చిదురాల వేణుగోపాల్, ఇస్లావత్ దేవేందర్,ఈసీ సభ్యులు గడ్డం కరుణాకర్, భూక్య ప్రవీణ్ లతోపాటు శనిగరం రంజిత్,గణపురం అశోక్,ఎండి రఫీక్,రఘు, చిన్నపాక శ్రీకాంత్,భాస్కర్ల చందు,అనుమాన్ల దేవేందర్, పోత్రాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

**-పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే జాఫర్ బావితో ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రతిపాదన స్థలాన్ని, జాఫర్ బావిని పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే ప్రాంతంపై చర్చించారు. ఎక్విప్మెంట్,ఖమ్మం ఖిల్లా కు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై స్థలం లభ్యత పై ఎం.డి. చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇళ్లపై నుండి వెళ్లే విధంగా కాకుండా ఓపెన్ ప్లేస్ నుండి రోప్ వే ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 117వ జయంతి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐఎఫ్‌డీవై), అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లిలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీవై జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్, ఏఐఎఫ్‌డిఎస్ అధ్యక్ష కార్యదర్శి పోతుగంటి కాశి, వస్కుల భరత్ మాట్లాడుతూ, దేశం కోసం 23 ఏళ్ల వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన షహీద్ భగత్ సింగ్ యొక్క అపూర్వ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. జైలు నుండి సైతం తన అభిప్రాయాలను, సందేశాలను ఉత్తరాల రూపంలో ప్రజలకు పంపిన భగత్ సింగ్ క్షుణ్ణంగా అధ్యయనం చేసేవారని, రాజకీయంగా, తాత్వికంగా మారి, గతి తర్కిక భౌతిక వాదిగా రూపాంతరం చెందారని తెలిపారు. భగత్ సింగ్ చివరి దశలో తన నాస్తిక భావనను వివరించే “నేనెందుకు నాస్తికుడు” పుస్తకాన్ని రాసినట్టుగా, సమాజ పరిణామం గురించి శాస్త్రంగా చెప్పినట్టు వస్కుల కిరణ్ తెలిపారు. ఈ సభలో ఏఐఎఫ్‌డీవై, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా నాయకులు అనుక్ మహేష్, ప్రశాంత్, హరీష్, మురళి, వినయ్, ప్రేమ్ కుమార్, సందీప్, ఇమ్మానియల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు జాయ్ ఆలూకాస్ భారీ విరాళం




**కూకట్ పల్లి తరంగాలు**
ప్రభుత్వ పాఠశాలకు జోస్ అలుకాస్ జ్యువెల్లరీ సంస్థ భారీగా వస్తు సామగ్రి అందించారు. శనివారం ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్థ మేనేజర్ ఫిస్ వర్గీస్,ఫ్లోర్ మేనేజర్ నితిన్ కలిసి విద్యార్థులు కూర్చోవడానికి అవసరమైన కార్పెట్లు,కుర్చీలు సౌండ్ సిస్టమ్స్ బాక్సులు,బ్లాక్ బోర్డులు ఆరు తరగతి గదుల కిటికీలకు మస్కిటో మెష్ లు సుమారు 2,10,300.00 విలువగల వస్తువులు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ రాధా పద్మజ మాట్లాడుతూ... ఇచ్చిన సామాగ్రిని ఉపయోగించుకొని ఇష్టపడి చదువుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ రావు, సీతాలక్ష్మి, శ్రీనివాస్, సిద్దయ్య, విజయలక్ష్మి, సుధారాణి, గోవింద్, లక్మప్ప,విఠల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపి సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలిసిన తుమ్మల యుగంధర్

**-ఖమ్మంలో పెరుగుతున్న ట్రాఫిక్ పై సుదీర్ఘ చర్చ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ సి పి సునీల్ దత్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ...ఖమ్మం పట్టణంలో నానాటికి పెరుగుతున్న ట్రాపిక్ రద్దీని నియంత్రించే అంశంపై ఖమ్మం ట్రాపిక్ ఎసిపి శ్రీనివాసులు,లా అండ్ ఆర్డర్ ఎసిపి రమణ మూర్తి,ట్రాపిక్ సిఐ మొహాన బాబు తో కలసి చర్చించారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని నరేందర్,మహ్మద్ ఆశ్రీప్,యలనాటి కోటేశ్వరరావు,అల్లే సాయి కిరణ్,నాళం సతీష్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో ఏకో బ్రిక్స్ తయారీ చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**తరంగాలు/భద్రాద్రి/ప్రతినిధి/**
స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్, స్వచ్ఛ హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని పంచాయతీ కార్యదర్శిలు ఎకో బ్రిక్స్ తయారీ చేపట్టాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అందరు ఎంపీడీవోలకు,ఎంపీలు తమ మండలాల్లోని పంచాయతీల లో సెప్టెంబర్ 30 తేదీ లోపు ఎక్కువ మొత్తం లో ఏకో బ్రిక్స్ తయారు చేసేవిదంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల స్థాయి లో ఎక్కవ మొత్తం లో ఏకో బ్రిక్స్ తయ్యారు చేసిన గ్రామపంచాయతీ లను మండల స్థాయి టీమ్ సభ్యులైన ఏంపిడిఓ, ఎంపీవో, ఏపీవో, ఏపీఎం సభ్యులు ధ్రువీకరించి ఫొటోలతో డి ఆర్ డి ఏ కార్యాలయానికి సెప్టెంబర్, 30 సాయంత్రం 5:00 లోపు అందచేయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎక్కువ మొత్తం లో ఏకో బ్రిక్స్ తయ్యారు చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శులను జిల్లా స్థాయి లో ప్రాధన్యత క్రమంలో మొదటి పది స్థానాల్లో వచ్చిన వారికీ అక్టోబర్ 1 వ తేదీన ఐ డి ఓ సి కార్యాలయం పాల్వంచ నందు సన్మాన కార్యక్రమం మరియు మేమంటో బహుకరణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## విద్యారంగ సమస్యలపై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి


**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు కర్ర బిక్షపతి**






**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రం జిల్లా కార్యాలయంలో షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించి భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్,భాషా బోయిన సంతోష్ లు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేల్పుల చరణ్,జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ,జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్,మాలోతు రాజు,దేవరుప్పల శివ రాజేష్ అనిల్ సునీల్ మాలోతు శ్రీను లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఎంజీఎం సూపరిండెంట్ కి ఘన సన్మానం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో ఇటీవల ఎంజీఎం సూపరిండెంట్ గా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన డాక్టర్ చిలుక మురళిని శాలువా,బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ కు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రి లో అందరి సహకారంతో పేదలకు వైద్య సదుపాయాలు అందించడంలో సహకరిస్తామని అదేవిధంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా సూపరిండెంట్ చొరవ తీసుకోవాలని ఆకాంక్షించారు. ఎంజీఎం సూపరిండెంట్ మాట్లాడుతూ ఉద్యోగులు,డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది,ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అందరి సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,జిల్లా బాధ్యులు గద్దల రాజు,శంకేసి రాజేష్,యూసఫ్, గణేష్ ఎంజీఎం యూనిట్ బాధ్యులు యాదగిరి,నాగేశ్వరరావు,కిషన్, రమేష్,గోపి,వినోద్, శివన్నారాయణ,జిల్లా సంఘ నేతలు పాల్గొన్నారు.

## ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు

# బీసీల పట్ల శాపంగా మారబోతుందా?

-ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బీసీ,ఎస్సి ఎస్టీలకు శాపం.
-కుట్రపూరితంగానే ఈ రిజర్వేషన్లను తీసుకురావడం జరిగింది.
-రాష్ట్రాలకు రిజర్వేషన్లు అమలు చేసే అధికారం.

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

40 ఏళ్లలో దేశ మూలవాసులు 2000 సంవత్సరాల కింద అనుభవించినటువంటి బానిసత్వంలోకి నెట్టి వేయబడుతుంది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు బీసీల పట్ల శాపంగా మారబోతుందా అంటే అది నిజమే అని చెప్పక తప్పదు కేవలం బీసీలే కాదు ఎస్సీ, ఎస్టీలు కూడా నష్టపోతాయి ఇది గమనించలేకపోతున్నా ఈ సామాజిక వర్గాల ప్రజలు భవిష్యత్తులో మరోసారి బానిసత్వానికి నెట్టవేయబడుతుందని అర్థం చేసుకోవాలి. కొన్ని వేల సంవత్సరాల కిందట బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా బానిసత్వంలో ఉన్నారన్న విషయాన్ని చరిత్ర చెబుతోంది రిజర్వేషన్ వల్ల మరోసారి ఈ వర్గాలకు చెందిన ప్రజలు బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందనేదానికి ఉదాహరణని ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ అమలు. కేంద్ర ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలో 103వ సవరణ( అమెండ్మెంట్) ద్వారా ఎకనామికల్ బ్యాక్వర్డ్ సెక్షన్స్ అనే పేరు మీద ఈ రిజర్వేషన్లను ప్రతిపాదించడం జరిగింది వాస్తవంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కులాలకు ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి కానీ ఇక్కడ ఇది అమలు చేసే ముందు ఒక చిన్న కండిషన్ అని వాళ్ళు ఇవ్వడం జరిగింది. అది ఏంటంటే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ బీసీలను మినహాయిస్తూ రిజర్వేషన్లు అమలు చేయాలి దానితోపాటు క్రిమిలేయర్ వార్షిక ఆదాయం 8 లక్షల వరకు అవకాశం ఇవ్వడం జరిగింది కేవలం ఈ దేశంలో 3 శాతం జనాభా లేనటువంటి వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అందులోని ఆర్థికంగా వెనుకబడిన సెక్షన్లకు ఈ రిజర్వేషన్లు అమలు చేయాలని సూచన ఇవ్వడం జరిగింది కానీ ఈ మూడు శాతం ప్రజల్లో కేవలం 1.25 శాతం మాత్రమే పేదలు ఉంటారు వీరికి 1.25 శాతం వాటా కనిపిస్తే సరిపోతుంది కానీ 10% ఇవ్వడం ఆధిపత్య సామాజిక వర్గానికి 100% అవకాశాలు వచ్చే విధంగా ఈ రిజర్వేషన్లు రూపకల్పన చేసినట్టు సుస్పష్టంగా అర్థమవుతుంది. రాజ్యాంగ సవరణ జరిగినప్పుడు ఆర్టికల్ 15 లో క్లాస్ 6ను పొందుపరుస్తూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ప్రైవేట్ మరియు పబ్లిక్ రంగాలలో విద్యలో అవకాశం కల్పించాలని స్పష్టంగా ఉంది మైనారిటీ ఇన్స్టిట్యూషన్లు మినహాయించి మిగిలిన అన్ని ఇన్స్టిట్యూషన్లలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలి అని వారు సూచించడం జరిగింది. దీనివల్ల విద్య పరంగా బీసీ ఎస్సీ ఎస్టీలు పూర్తిగా నష్టపోతున్నారు. ఆర్టికల్ 16 లో క్లాస్ 6ను పొందుపరుస్తూ పబ్లిక్ ఎంప్లాయ్మెంట్ లో కూడా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలి అది 10% వరకు అమలు చేయవచ్చు అని స్పష్టంగా వివరణ ఇవ్వడం జరిగింది. అంటే విద్యా ఉద్యోగాలలో



ఈడబ్ల్యూఎస్ కోటాని అమలు చేయాలని వారి ఉద్దేశం, దీనివల్ల 90% ప్రజలు ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు భవిష్యత్తులో విద్యలో ఉద్యోగాల్లో తీవ్రని అన్యాయం జరగబోతుంది, మరోసారి ఈ వర్గాల ప్రజలు విద్యకి, ఉద్యోగాలకు దూరం కాబోతున్నారు, పబ్లిక్ సెక్టార్లో మరియు ప్రైవేట్ సెక్టార్ లో కూడా అమలు జరగాలని వారి యొక్క అభిలాష, ఇది గనక జరిగితే మనకు పబ్లిక్ రంగాల్లో ప్రైవేట్ రంగాల్లో కూడా ఉద్యోగాలు ఉండవు కనీసం మన జాతుల నుండి ఐఏఎస్లు , ఐపీఎస్ లు ఐఎఫ్ఎస్సి లు రాజ్యాంగ పదవులలో ముఖ్య భూమిక పోషించే అధికారిగా ఏ ఆఫీసులలో మన వర్గాలకు చెందిన వాళ్లు మచ్చుకు కూడా కనిపించరు, అందులో బీసీలకు అవకాశమే లేకుండా పోతుంది ఇది తెలుసుకోకపోతే బీసీ సమాజం పెట్టి జాగిరిలోకి మరోసారి వెళ్లబోతుంది బానిసత్వంలోను కాబోతోంది. సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా 3:2 రేషియో ప్రకారం జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది నవంబర్ 7 2022లో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకి ఆమోదం తెలపడం జరిగింది. తమిళనాడు రాష్ట్రం అక్కడ కేవలం ఒకటి నుండి రెండు శాతం మాత్రమే ఈ వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారు కాబట్టి మా దగ్గర ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టంగా చెప్పి దాన్ని నిరాకరించింది కానీ ఎక్కడైతే ఆధిపత్య కులాల నాయకులు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్నారు ఆ రాష్ట్రాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాయి ఇప్పటికే ఆరు రాష్ట్రాలు దీన్ని వ్యతిరేకించినప్పటికీ మిగిలిన రాష్ట్రాలు దీని మీద అధ్యయనం చేస్తూ అమలు కోసం తహతహలాడుతున్నాయి అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఉన్నది. బీసీలకు ఎలా అన్యాయం జరుగుతుంది అంటే వార్షిక ఆదాయం క్రిమిలేయర్ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎనిమిది లక్షలు ఉంటే బీసీలకు రెండు లక్షల మాత్రమే వార్షిక ఆదాయం ఉండాలి అప్పుడే వారికి కుల నిర్ధారణ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. సామాజికంగా వెనుకబడిన కులాలకు రెండు లక్షల మాత్రమే అవకాశం ఇచ్చి ఆర్థికంగా సామాజికంగా ఈ దేశంలో అత్యధిక శాతం స్వేచ్ఛ హక్కులను అనుభవిస్తున్న ఆధిపత్య కులాలకు ఎక్కువ వార్షిక ఆదాయం అవకాశం ఇవ్వడం దుర్మార్గం మరీ ముఖ్యంగా ఈ దేశంలో 5 లక్షలు మించి వార్షిక ఆదాయం ఉంటే ఇన్కమ్ టాక్స్ రిటర్న్ కట్టే వారిని కూడా పేదరికం అనే పేరు తోటి సర్టిఫికెట్లు ఇస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలను పూర్తిగా అన్యాయం చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. రాజ్యాంగంలో సుస్పష్టంగా చెప్పడం జరిగింది ఎకనామికల్ దీకర్ సెక్షన్స్ అనే పేరుతోటి ఇలాంటి రిజర్వేషన్లను కూడా అమలు చేసే అవకాశం లేదు అని చెప్పారు సామాజిక వెనకబార్డుతనం నుండి వచ్చినటువంటి రిజర్వేషన్లు అసమానతలు తొలగి సమానత్వం వచ్చిన నాడు తొలగించవచ్చని ప్రతిపాదించారు కానీ ఈ దేశంలో ఇప్పటివరకు కూడా స్వతంత్రం వచ్చిన తర్వాత పూర్తిస్థాయిగా రిజర్వేషన్లను అమలు చేయకపోవడం వల్ల ఇంకా సమానత్వం రాకుండా బీసీలను ఆర్థికంగా సామాజికంగా విద్యా ఉద్యోగ రాజకీయంగా అణిచివేస్తూ తీవ్రమైన అన్యాయాన్ని చేస్తున్నారు ఇంకెప్పుడు మనం సమానత్వంలోకి వెళ్తాము రిజర్వేషన్లు ఎత్తివేయాలని ప్రతిపాదించే ప్రతి ఒక్కరు కూడా ఈ దేశంలో కుల నిర్మూలన చేసిన తర్వాత ఈ భూమిని డబ్బుని సమానంగా పంచిన తర్వాత రిజర్వేషన్లను తొలగించండి నో క్యాస్ట్ నో రిజర్వేషన్ అనే సిస్టం మీరు ప్రతిపాదించి ఈ దేశంలో అమలు చేస్తే అప్పుడు కుల నిర్మూలన జరిగినప్పుడు మేమే స్వాగతిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఎస్సీ ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లు ఉద్యోగాలలో ప్రమోషన్లకు ఈ రిజర్వేషన్లు ఉపయోగపడుతున్నాయి కానీ బీసీలకు రాజకీయపరంగా మరియు ఉద్యోగాలలో ప్రమోషన్ల పరంగా రిజర్వేషన్లు అమలు చేయకుండా కుట్రపూరితమైన నిర్ణయాలు చేయడం జరిగింది దీన్ని ఈ సామాజిక వర్గ ప్రజలు గుర్తించాలి. బీసీలకు అన్యాయం జరిగితే ఒకానొక సందర్భంలో మన గొంతుకగా ప్రశ్నించిన నాయకులు ఎవరైనా ఉన్నారంటే కొండా లక్ష్మణ్ బాపూజీ,పి .శివశంకర్ గుర్తుకు వస్తారు కానీ నేటి సమాజంలో బీసీల పేరు మీద సంఘాలు పెట్టుకొని కేవలం వారి స్వలాభాల కోసం రాజకీయ ప్రయోజనాల కోసం వారి వారసత్వ రాజకీయాల కోసం అమ్ముడుపోతూ ఈ సామాజిక వర్గాలకు తీవ్రని అన్యాయం చేస్తున్నట్టు ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను చూస్తే అర్థమవుతుంది కాబట్టి బీసీ సమాజం మేలుకొని బీసీల కోసం ఏదైనా పార్టీ ఆవిర్భవిస్తే దాన్ని ఆదరించండి 60% ప్రజలం అయినటువంటి బీసీలను ఒక్క పార్టీకి ఓటు వేస్తే అధికారం మన చేతిలో ఉంటుంది మనమే ఆ శాసనాలను చేసుకునే అధికారం ఉంటుంది కాబట్టి దయచేసి మీ అందరికీ చేతులు జోడించి నేను అభ్యర్థిస్తున్నది ఏమిటంటే సామాజికంగా మనలో ఒకసారి మనల్ని దోపిడీ చేయడానికి ఆధిపత్య వర్గాలు చేస్తున్న కుట్ర నుండి బయటపడేందుకు మీరు భాగస్వాములు కావాలని మరో ఉద్యమం జరిగితే బీసీలు చైతన్యవంతమై ముందుండి పోరాడాలని కోరుకుంటూ ధన్యవాదాలతో తాడిశెట్టి క్రాంతి కుమార్ తెలంగాణ ఉద్యమకారుడు రాజకీయ విశ్లేషకుడు హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్,తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్,వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

-శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీ కమలానంద భారతి స్వామి...





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** శ్రీ భద్రకాళి అమ్మవారిని శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీ కమలానంద భారతి స్వామి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన శ్రీ కమలానంద భారతి స్వామి వారిని ఆలయ పర్యవేక్షకులు అద్దంకి విజయ్ కుమార్,అర్చకులు ఎల్లంబట్ల సురేష్ శర్మ, తాతాభట్ల నరసింహ శర్మ, వేద పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గోశాలలో గో ప్రదక్షిణ జరిపి అనంతరం ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం దేవాలయ మహా మండపంలో స్వామివారు భక్తులను ఉద్దేశించి తమ అనుగ్రహభాషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు నేలకొండ భాస్కరరావు, వరంగల్ విభాగ్ సహ ప్రముఖ్ శ్రీరామ్ ఉదయ్ కుమార్, వరంగల్ మహానగర్ అధ్యక్షులు కేశిరెడ్డి జైపాల్ రెడ్డి, వరంగల్ మహానగర్ సహకార్యదర్శి ఎడెల్లి సందీప్ రెడ్డి,బజరంగ్ దళ్ సంయోజక్ కొల్లూరి ఆదిత్య సాయి,సాహ సంయోజఖ్ దీకొండ ప్రదీప్, ధర్మజాగరణ ప్రముఖ్ సాయిరాం శర్మ, విశ్వవిద్యాలయ ప్రఖండ అధ్యక్షులు తోకల ఓం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలలో ఎంపికైన విధ్యార్థులను అభినందించిన యం పి డీ ఓ.



**తరంగాలు/పరకాల**

ఈ సంవత్సరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి క్రీడల ఎంపిక హన్మకొండ సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ఆవరణలో జరగగా ఇద్దరు పరకాల ప్రభుత్వ పాఠశాల 10 వ తరగతి విద్యార్థి ఏ తేజశ్విని 9 వ తరగతి విద్యార్థి బి అనూష ఫుట్బాల్ జట్టుకు ఎంపిక అయినారు. వారు అక్టోబరు 3 నుండి 5 వరకు మెదక్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పరకాల యస్ జి యఫ్ ఐ కార్యదర్శి సంధి కరిత తెలుపగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు వెంటనే వారిని మండల ప్రజా పరిషత్ కార్యాలయ నకు ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అవార్డు తెచ్చుకోవాలని విధ్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నామాని సాంబయ్య, పరకాల ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ హాస్పటల్ పర్యటన చేసిన సిపిఎం నాయకులు





ఈరోజు పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ హాస్పటల్లో ఉన్న పేషంట్ల కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న పరకాలపట్టణ సిపిఎం కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పటల్లో ఒకే బెడ్ లో ఇద్దరు ట్రీట్మెంట్ చేసుకోవాల్సిన పరిస్థితి ప్రజలకు దాపురించిందని తత్వాలు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే వారు ట్రీట్మెంట్ చేయించుకోవడంలో ఇబ్బంది గురవుతున్నారు స్థానిక ఎమ్మెల్యే గారు వెంటనే వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేయాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని కళ్యాణ్ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్ మడికొండ సిద్దు పాల్గొన్నారు.

## విహారయాత్రను విద్యార్థినీలు సంపూర్ణంగా వినియోగించుకోవాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-విహార యాత్రను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** విహార యాత్రను విద్యార్థినీలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పులిగుండాల అభయారణ్యం (కనకగిరి గుట్టలు) కు వెళుతున్న కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థినీల విహార యాత్రను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకుంటామని, పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసుకోవడం,వాటి విశిష్టతను నలుగురికి తెలిపేందుకు భాగంగా విద్యార్థులను వైల్డ్ లైఫ్ టూరిజం కు పంపుతున్నామని అన్నారు. మన దగ్గర ఉన్న అద్భుతమైన ప్రాంతాల విలువ మనం తెలుసుకోవాలని, మన జిల్లాలో ఉన్న కోట,చారిత్రక ప్రాంతాలు పర్యాటక ప్రాంతాలుగా




అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ రోజు విద్యార్థులు నేచరల్ టూరిజం క్రింద పులిగుండాల అభయారణ్యం (కనకగిరి గుట్టలు) వైల్డ్ లైఫ్ పరిశీలనకు వెళ్తున్నారని అన్నారు. నేడు విహారయాత్రకు వెళ్తున్న విద్యార్థినులు యాత్రను సంపూర్ణంగా వినియోగించు కోవాలని,యాత్ర నుంచి ఏం నేర్చుకున్నాం అనే అంశాలపై ప్రతి విద్యార్థిని రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్,జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ రామకుమార స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు,తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం,నిత్యవసర సరుకులు వస్తువులు పంపిణీ..




**తెలంగాణ ప్రతినిధి/ వరంగల్ :**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో డీజిల్ కాలనీ,కాజీపేట , హనుమకొండ జిల్లాకు చెందిన మలుగు పవన్ కుమార్ – వెన్నెల దంపతుల కూతురు మలుగు ప్రణవి హ్యాపీనెస్ కోసం మలుగు పవన్ కుమార్ – వెన్నెల దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ – 125 లో భాగంగా 25కేజీల రైస్ , నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలుగు పవన్ కుమార్ – వెన్నెల,మలుగు ప్రణవి , మలుగు ప్రణతి,మలుగు ప్రణవ్,పులి కిరణ్ కుమార్ , పులి అభినవ్ నాగ్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా తీసుకురావడానికి సిద్ధంగా ఉంది


**–పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.**



**తరంగాలు/పరకాల**
పరకాల నియోజకవర్గంలోని పరకాల టౌన్ మరియు రూరల్ లోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది 40లక్షల 4640 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అధికారులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చెక్కులను అందజేశారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సంక్షేమ పథకాలు కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులుగా ఉన్న ప్రతి పేదవాడి ఆదుకోవాలనే సంకల్పంతో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కులు కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి లబ్ధిదారి తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

## మంచి నీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**–పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు.**




**తరంగాలు/పరకాల**
తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పతకం ద్వారా పరకాల నడికుడ మండలాల 24 గ్రామాలలో మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించే ఉద్దేశ్యంతో గ్రామంలో మంచినీటి సహాయకులకు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి శిక్షణ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వారికి సర్టిఫికేట్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు.యస్.డిప్యూటీ. ఈ.మధుకుమార్, ఏ.ఈ.ఈ రమణయ్య, గ్రిడ్ ఏ.ఈ నాగరాజు, నడికుడ, పరకాల మండలాలకు సంబంధించిన మంచినీటి సహాయకులు హాజరైనారు.

# పత్తి కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి

**–అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**–5 సిసిఐ కేంద్రాలు,10 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు**

**–పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వానాకాలం 2024–25 సీజన్ పత్తికొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో 1,99,700 ఎకరాలలో పంట వేయడం జరిగిందని, 1,79,730 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనాతో పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఖమ్మం జిల్లాలో 5 సిసిఐ కేంద్రాలు,10 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పొడవు పింజ రకం పత్తి పంట క్వింటాల్ కి 7521 రూపాయలు, మధ్య పింజ రకానికి 7121 రూపాయల మద్దతు ధర ప్రకటించామని, అక్టోబర్ రెండవ వారం నుంచి పత్తి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, పత్తి పంట కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్, అవసరమైన పరికరాలు, మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు తాము పండించిన పత్తి పంట తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని,పత్తి పంట తేమ శాతంపై కరపత్రాలు,మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరైన ధర కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్,జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, లీగల్ మెట్రాలజీ అధికారి ఎస్.విజయబాబు, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.అజయ్ కుమార్,విద్యుత్ శాఖ అధికారి సతీష్,సిసిఐ అధికారులు సతీష్, అవినాష్, యు.డి.తయాడే, జిన్నింగ్ మిల్లుల ప్రొప్రైటర్లు,కాటన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పి.ప్రవీణ్ కుమార్,మోహిసిన్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# జాషువా కవిత్వం దళిత ఉద్యమాలకు దిక్సూచి

**–కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
జాషువా కవిత్వం దళిత ఉద్యమాలకు దిక్సూచి అని గుర్రం జాషువా 129 వ జయంతి సభలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ పేర్కొన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమం హన్మకొండ అంబేద్కర్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సభలో సంపత్ మాట్లాడుతూ...భారతీయ సమాజంలో పాతుకుపోయిన కుల పీడనను తీవ్రంగా నిరసిస్తూ ఆయన రాసిన గబ్బిలం అనే కావ్యం భారతదేశంలోని కుల వ్యవస్థకు అద్దం పడుతుంది. జాషువా భారతదేశంలో కుల వ్యవస్థను,సాంఘిక దురాచారాలను ఖండిస్తూ గొప్ప సాహిత్యాన్ని సృష్టించాడని, సామాజిక అసమానతలు తీవ్రంగా ప్రశ్నించి నాటి అగ్రవర్ణ వ్యవస్థను ఎదిరించాడని అన్నారు. తెలుగు సాహిత్యంలో ఘనత వహించిన చాలామంది కవులు,రచయితలు వీధిలో తిష్ట వేసి చెత్త గురించి మాట్లాడారు కానీ తమ ఇంటిని ఆవరించిన బూజు గురించి మాత్రం పట్టించుకోలేదు,ఇందుకు భిన్నంగా జాషువా స్వీయలోపములను అర్థం చేసుకొని, సాంఘిక అన్యాయాలను ఖండిస్తూ గొప్ప సాహిత్యాన్ని సృష్టించాడు. మానవ మనుగడకు అడ్డువచ్చే వితృహాలను జీవించే హక్కును కాలరాచే కుట్రలను వ్యతిరేకించి వాటిని ఎదుర్కొనే శక్తి యుక్తులను తన కవిత్వం ద్వారా ప్రచారం చేశారు. విశ్వనాథ కృష్ణ శాస్త్రి, శ్రీశ్రీ లాంటి ఉద్దండ కవి పండితులు ఏర్పరిచిన సాహిత్య దృక్పథాలకు భిన్నంగా ప్రత్యామ్నాయ కవిత్వాన్ని ఆవిష్కరించాడు. బుద్ధుడు, క్రీస్తు, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు అందించిన ఉమ్మడి భావజాల స్ఫూర్తి కి జాషువా కవిత్వం ఆదర్శంగా నిలిచింది. ఆయన రచించిన క్రీస్తు చరిత్ర అనే గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో ఆయనను సత్కరించింది. అలాంటి మహనీయుని రచనల ప్రభావంతో అనేక ఉద్యమాలు, ముఖ్యంగా దళిత ఉద్యమాలకు ఆయన రచనలు ప్రేరణగా నిలిచాయని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని రాబోవు కాలంలో ప్రశ్నించే తత్వం అలవర్చుకొని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్,రేణికుంట్ల చందర్,జన్ను సాంబయ్య, దాసరి నరేష్,కనుకం సదానందం,ఒంటెల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది

**–డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...**






**తెలంగాణ ప్రతినిధి/ వరంగల్**
సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,కోదండరామ్, విమలక్క,వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నేను భాగస్వాముడిని అయినందుకు గర్వపడుతున్నాను. ఎంతోమంది వారి పిల్లలను కుటుంబ సభ్యులను కోల్పోయారు. ఎంతో మంది ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించి తెలంగాణ ఉద్యమంలో మేము భాగస్వాములమే అని ఉద్యమానికి ప్రాణం పోసి ఉద్యమంలో పాల్గొని ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా నిలబడి కొట్లాడి ఎన్నో కేసులు కుటుంబంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న ఉద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలకు వెన్నుచూపకుండా ముందడుగు వేస్తూ తెచ్చుకున్న తెలంగాణ భాగస్వాములైన ఉద్యమకారులందరికి ఉద్యమాభివందనాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ కూడా తెలంగాణ ఉద్యమకారులను తప్పకుండా కాపాడుకుంటారని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ 33 జిల్లాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టాలి

**–పింగిలి కాలేజి ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్**
విద్యార్థులు కొత్తదనంతో అలోచించి నూతన ఆవిష్కరనలపై దృష్టి పెట్టాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ వడ్డేపల్లి లోని పింగిలి జూనియర్ కాలిజీలో ఏర్పాటు చేసిన ఫ్రేషేర్స్ డే కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త విద్యార్థులకు ఆప్యాయంగా స్వాగతం పలకడమే ఈ పార్టీ ప్రధాన లక్ష్యం అని,ఇలాంటి పార్టీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. మానవత్వంతో కూడిన ప్రవర్తనతో పాటు వినయ విధేయతలు, విశ్వాస పూర్ణమైన నడవడికను అలవరచుకోవాలని, ఉన్నత స్థాయిలో ఆలోచనలు ఉండాలని, ఎక్కడ ఉన్న తల్లి దండ్రులను,గురువులను మరవరాదని అన్నారు. ఫ్రెషర్స్ డే అనేది జూనియర్లు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక అని,ఈ ఫ్రెషర్ పార్టీ ద్వారా ప్రారంభ మరియు ఇప్పటికే ఉన్న విద్యార్థుల ప్రతిభను అన్వేషిస్తాయన్నారు. సత్ప్రవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో మెలుగుదాం. మన కళాశాల నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో, ఉన్నతమయిన విద్యాబుద్ధులు నేర్చుకోని మనమందరం జీవితంలో ఉన్నత శిఖరాలధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి స్లుధాకర్, ఏ. పున్నం చందర్, తాళ్ళపల్లి మేరీ, మండల సమ్మయ్య, మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, పింగిలి, ఉపాధ్యాయులు, కాలేజి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ హరిసింగ్ నాయక్



**బాలానగర్ తరంగాలు**
కేవలం ఎనిమిది నెలల పాలనలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ హరిసింగ్ నాయక్ కొనియాడారు. జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్, రాజాపూర్, నవాబుపేట, ఊరుకొండ పేట, మిడ్జిల్ తదితర మండలలకు అధిక ప్రాధాన్య ఇచ్చి అన్ని గ్రామాలను, తాండాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం లోని మండలాలకు ఇండోర్ స్టేడియం, ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ శాఖల కోట్ల రూపాయలు విలువచేసే రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇతర మండలాల కంటే జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో పాటు పడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లను సైతం ఉచితంగా పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను తీసుకొచ్చి మండలాలను, గ్రామాలను, తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారని హరిసింగ్ నాయక్ ప్రశంశించారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల నుతన విద్యాధికారులు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండలాలకు చెందిన మండల విద్యాధికారులు జెమిని, కృష్ణ, రామకృష్ణ లు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా ఏర్పడిన దుండిగల్, బాచుపల్లి మండలాలకు ఎంఈఓ కార్యాలయాల భవనాలు నిర్మించాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ నిర్వహణ, వాచ్మెన్ ఏర్పాటు, వాచ్మెన్ రూమ్ ల నిర్మాణం, మంచినీటి సదుపాయాల వంటి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండలాలలో మండల విద్యాధికారి కార్యాలయం తో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో వాచ్ మెన్ రూము, మంచినీటి సరఫరా, పారిశుద్ధ నిర్వహణకు కావలసిన అన్ని చర్యలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ రమేష్, పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంఆర్ఎఫ్ విరాళం



**శేరిలింగంపల్లి తరంగాలు**
హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మధినాగుడా లో గల మై హోమ్ జెవెల్ ఫ్లాట్ ఓనర్స్ మెయిన్టనెన్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో- అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు వినాయక పర్వదినం నాడు నిర్వహించిన లడ్డు వేలంలో వచ్చిన రూ. 5,00,000/- ఐదు లక్షల రూపాయలను వరద బాధితుల సహాయార్థం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంఆర్ఎఫ్ విరాళంను ప్రకటించారు. సంబంధిత చెక్కు ను ఈ రోజు వారీ క్లబ్ హౌస్ లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పి ఎ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి చెక్కు రూపేణా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం మధినాగుడా లో గల మై హోమ్ జెవెల్ ఫ్లాట్ ఓనర్స్ మెయిన్టనెన్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో- అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు వినాయకుడి లడ్డు వేలం పాటలో వచ్చిన 5,00,000/- రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటించడం గొప్ప విషయం అని ముమ్మల్ని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని , ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అని ఆపదలో ఉన్న అభాగ్యులకు అండగా నిలిచారు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. ఎంతో మందికి స్పూర్తి దాయకంగా నిలిచారు అని, ప్రతి ఒక్కరు సమాజ హితం ఎదో ఒక రూపంలో సమాజ సేవ చేయాలని ఎమ్మెల్యే గాంధీ అభిలాషించారు. ప్రతి ఒక్కరినీ పెరు పేరున ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, ప్రసాద్, మై హోమ్ జెవెల్ ఫ్లాట్ ఓనర్స్ మెయిన్టనెన్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో- అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు ప్రశాంత్, మురళీధర్ రావు, మహేష్ బాబు, రవి కుమార్, రాజేంద్రన్ మురుగేషన్,రావు, రవి కొమినేని మరియు తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చమ్మది ఆత్మహత్య కాదు





### -రేవంత్ రెడ్డి ప్రభుత్వం హత్య చేసింది
### -ఇది సర్కారు హత్య
### -మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**హైదరాబాద్ తరంగాలు**
తెలంగాణ ప్రజలను ఏడిపించి, వారి కళ్ళల్లో కన్నీళ్లు చూసి ఒక శాడిస్ట్ లాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషపడుతున్నారు. నిజం రాజు లాగా వ్యవహరిస్తున్నారు. రేవంత్ రెడ్డిని చూస్తే సంజయ్ గాంధీ గుర్తువస్తున్నారు. ఢిల్లీలో వేలాది మంది పేదల ఇళ్లను కూల్చివేసి మారుతి కంపెనీకి ఆ భూమిని కట్టబెట్టారు. హైడ్రా అధికారులు మేం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు.. నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు.. మేమే సుప్రీం.. మాకు రేవంత్ రెడ్డి అండగా ఉన్నాడు అని అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ పేదలకు అండగా ఉంటుంది.ఈ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తుంది, బుచ్చమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ నాయకులు రవి కుమార్ యాదవ్, మల్లారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వర్ రావు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ :హైడ్రా అధికారులు వందల మంది పోలీసులతో వచ్చి అనేకమంది ఇళ్లను షెడ్లను కూల్చివేశారు. వారిని పరామర్శించేందుకు నేను వచ్చినప్పుడు శివయ్య సాయిలు కలిశారు. సాయిలు అన్న కొడుకు మహేందర్.. మేము ఈ భూమిని కొనుక్కున్నాము అనేక సంవత్సరాలుగా ఉంటున్నాము. మా పట్టా భూమి మీదకు వచ్చి షెడ్లు కూలగొట్టే అధికారం వీరికి ఎవరు ఇచ్చారని కన్నీరు మున్నిరయ్యారు. కాపాడాలని మొరపెట్టుకున్నారు. సాయిలు ఆయన భార్య బుచ్చమ్మ ఉన్న భూమిని కూతుర్లకు కట్నం కింద ఇచ్చారు. ఆ భూమి మాకు రాదా అని బిడ్డలు అడగడంతో బావురుమని ఆత్మహత్య చేసుకుంది. బుచ్చమ్మది ఆత్మహత్య కాదు రేవంత్ రెడ్డి ప్రభుత్వ హత్య చేసింది. ఇది సర్కారు హత్య. మొన్న కూడా ఒక ఆమె గుండె ఆగి చనిపోయింది. హైదరాబాదులో చెరువుల పక్కన ఉన్నవాళ్లు, ప్రభుత్వము పట్టాలు ఇస్తే ఇల్లు కట్టుకున్న పేదవారు కంటిమీద కునుకులేకుండా బ్రతుకుతున్నారు శనివారం, ఆదివారం వచ్చిందంటే పొయ్యి మీద కుండ పెట్టకుండా దిగాలు పడి బ్రతుకుతున్నారు. మూసి ప్రక్షాళన పేరుతో కూడా చైతన్యపురిలో 50 అడుగుల ఎత్తు పైన ఉన్న ఇళ్లను ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చారు. ఐదు కోట్లు ఉన్న ఇల్లుకు 5 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి పోలీసులు రెవెన్యూ అధికారులు హింసపెడుతున్నారు. గత 45 రోజులుగా నల్లచెరువు, అస్మత్పేట చెరువు, కూకట్పల్లి చెరువు, బోరబండ చెరువు, పిర్జాదిగూడ చెరువు అనేక చర్లలో వందల ఇళ్లను కూల్చివేసి హైడ్రా అధికారులు ఎవరిని అడగాల్సిన అవసరం లేదు.. నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు.. మేమే సుప్రీం.. మాకు రేవంత్ రెడ్డి అండగా ఉన్నాడు అని అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ప్రజలను ఏడిపించి వారి కళ్ళల్లో కన్నీళ్లు చూసి ఒక శాడిస్ట్ లాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషపడుతున్నారు. నిజాం రాజులాగా వ్యవహరిస్తున్నారు. అనేక ముఖ్యమంత్రులు వచ్చారు పోయారు.. అనేక ప్రభుత్వాలను చూసాం కానీ ఇలాంటి ప్రజల దుఃఖాన్ని చూసి సంతోషి పడే ముఖ్యమంత్రి కేవలం రేవంత్ రెడ్డి మాత్రమే. 6 నెలల కాలంలోనే అనేక రకాల తప్పుడు నిర్ణయాలు తీసుకొని ప్రజలను వేధిస్తున్నారు. కేర్ఫుల్ గా ఉండండి మీ అధికారం ఐదేళ్ల కోసమే.. శాశ్వతంగా కాదు. తెలంగాణ ప్రజల ఉసురు పోసుకుంటున్నారు మూల్యం చెల్లించక తప్పదు. రేవంత్ రెడ్డిని చూస్తే సంజయ్ గాంధీ గుర్తుకువస్తున్నారు. ఢిల్లీలో టర్క్ మెన్ గేటు దగ్గర వేలాదిమంది పేదల ఇళ్లను కూల్చివేసి సంజయ్ గాంధీ మారుతి కంపెనీకి ఆ భూమిని కట్టబెట్టారు. వేలాదిమంది పేదల ఇళ్లను కూల్చివేసి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి గారు కూడా చేస్తున్నట్లు కనిపిస్తుంది, మూసి ప్రక్షాళన అంటే వరదలు రాకుండా, మురికి లేకుండా చేస్తారనుకున్నాం. కానీ 50 ఏళ్ల క్రితం కట్టుకున్న ఇళ్లను రివర్ బెడ్ పేరు చెప్పి ఇండికేట్ చేయడం దుర్మార్గం, రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ము లేక ప్రజలను పక్కదో పట్టించేందుకు, వేలకోట్ల రూపాయలు సంపాదించుకునే ఉద్దేశంతో ఇలాంటి పనులు చేస్తున్నారు. పర్యావరణవేత్తలారా చెరువులను చెరువులను కాపాడుతామని చెప్తున్న మేధావులారా ఆలోచన చేయండి. భారతీయ జనతా పార్టీకి పేదలకు అండగా ఉంటుంది. ఈ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తుంది. ప్రజలారా భయపడకండి మీ వెంట మేము ఉంటాము. బుచ్చమ్మది చావుకు కారణం రేవంత్ రెడ్డి సర్కార్. ఇది సర్కారు హత్య మాత్రమే తెలియజేస్తున్నామని ఈటల రాజేందర్ అన్నారు.

# కాంగ్రెస్ నేతలను భయాందోళనలకు గురి చేయుటానికే బిజెపి కుట్ర

### -పొంగులేటి శ్రీనన్న పై ఈడి దాడులు
### -రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజామోద కార్యక్రమాలను చూసి ఓర్వలేక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర రెవిన్యూ శాఖా,గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఎన్ఫోర్స్మెంట్ దాడులు చేయిస్తున్నదని డిసిఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పొంగులేటి పై ఈడి దాడులను నిరసిస్తూ శనివారం పాల్వంచలోని పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ కార్యకర్తలు ముక్త కంఠంతో శ్రీనన్న పై దాడులను ఖండించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి ప్రతిపక్షాల ముఖ్యనాయకులపై దాడులు చేయించి, లొంగదీసుకోవాలని ప్రయత్నించడం పరిపాటి అయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా పొంగులేటి పై దాడులు చేయించి,ఏమి చేయలేక భంగపడ్డారన్నారు. దేశంలో నానాటికీ బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం అవుతున్న సందర్భంలో ప్రతిపక్షాల ముఖ్య నాయకులపై ఈడి,ఐటీ దాడులను చేయిస్తుందన్నారు. దాడులతో కాంగ్రెస్ నేతలను భయపెట్టలేరన్నారు. రాష్ట్రంలో రోజురోజుకూ పొంగులేటి ప్రజాధరణ ఎక్కువైందని,ఆయనకున్న ఆదరణను ఏ శక్తీ అడ్డుకోలేదన్నారు.ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పొంగులేటిపై, కాంగ్రెస్ నాయకులపై చేయిస్తున్న దాడులను నిలిపివేయాలని,లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళనలు చేపడతామని కొత్వాల హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, లేబర్ సెల్ అధ్యక్షులు సాదం రామకృష్ణ, । కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు,కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్, వై. వెంకటేశ్వర్లు,కందుకూరి రాము, నల్లమల్ల సత్యం,చాంద్ పాషా, పి.నరహరి,కాపా శ్రీను, వాసుమల్ల సుందర్ రావు, పాబోలు నాగేశ్వరరావు, చింతా నాగరాజు,పులి సత్యనారాయణ, చౌగాని పాపారావు,పైడిపల్లి మహేష్, సూర్యకిరణ్, ధారసోత్ ఉపేందర్,ఏస్ కె.బాషా, వై.మల్లికార్జున్, బానోత్ బాలాజీ నాయక్, జీవన్ రెడ్డి,గంధం నరసింహారావు,అజ్మీరా రమేష్, భూక్యా ప్రసాద్,సామా వెంకటరెడ్డి, పెంట్ల రాంరెడ్డి, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, శిరసాని రమణ,పుట్టి వెంకటేశ్వర్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**తరంగాలు మహబూబ్నగర్**
వాహనదారులు జాగ్రత్త వహించాలి మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలి టూ వీలర్ వెహికల్స్ హెల్మెట్ ధరించాలి కార్ వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి అని బాలనగర్ ఎస్సై తిరుపాజి గారు తెలియజేశారు నిన్న బాలనగర్ మండల కేంద్రంలోని ఎస్సై తిరుపాజి గారు వారి బృందం వాహనాలు తనిఖీలు చేశారు అందులోని భాగంగా పెండింగ్ లో ఉన్న చలాన్లు కట్టించారు లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాన్ని నడిపిన మైనర్ బాలలు వాహనాన్ని నడిపిన చర్యలు తప్పవని తెలిపారు



# పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చ.**
**-కాంగ్రెస్ అంటే సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే పార్టీ.**
**-కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుంది.**



తరంగాలు/పరకాల
శనివారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని లలితా కన్వెన్షన్ హాల్ లో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, డిసిసి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి రాష్ట్ర, జిల్లా, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టి కృషితోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టుసాధించే విధంగా కార్యాచరణ ఉండాలని అన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలపరచాలన్నారు.ఎన్నికలకు 20 రోజులకు ముందు తనకు పరకాల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం వచ్చింది అని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి సమిష్టిగా పనిచేసి తన గెలుపుకు కృషి చేశారాన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్య గెలుపునకు ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేశారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తల రుణం తీర్చుకుంటా అని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంతోపాటు కాంగ్రెస్ పార్టీలో ప్రజాపతినిధులుగా అవకాశం కల్పించి సమాజంలో మంచి గుర్తింపు గౌరవం వచ్చేలా కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఎన్నో ఏండ్ల నుండి ఒడుదొడుకులను ఓర్చుకొని కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోసి పార్టీ కోసం త్యాగం చేసిన కష్టపడ్డ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఎమ్మెల్యే ఎన్నికల ముందు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి రెండో ప్రాధాన్యతగా,ఎన్నికల తర్వాత వచ్చిన వారికి మూడవ ప్రాధాన్యతగా అవకాశాలు కల్పించాలనేది నా సంకల్పం. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి కృషి చేసిన కార్యకర్తలను, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వారిని సర్పంచులుగా, ఎంపీటీసీలుగా ,ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, జడ్పీ చైర్మన్ గా అవకాశాలు కల్పించాలనే నా లక్ష్యం అని అన్నారు. కార్యకర్తల ఏకాభిప్రాయం మేరకే టిక్కెట్లు వస్తాయి, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు. కొత్త, పాత అనే విభేదాలను పక్కన పెట్టి కలిసి పని చేయాలి,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను తాను నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కృషిచేసిన తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలలో అవగాహన పెంచాలి కాంగ్రెస్ పార్టీ పట్ల మరింత నమ్మకం పెంచాలి. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు దగ్గరగా ఉండి పని చేయాలి, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నిస్వార్థ సేవకులుగా ప్రజలలో మంచి పేరు తెచ్చుకోండి గ్రామాల్లో మీ నాయకత్వం పట్ల ప్రజలలో విశ్వాసం కార్యకర్తలలో నమ్మకాన్ని పెంచుకోండి ఇప్పటినుండే మండలాల, గ్రామాలు బూతుల వారీగా కార్యకర్తలంతా కలిసి సమావేశాలు నిర్వహించి సమీక్ష చేసుకోని ఏకాభిప్రాయంతో గెలుపు అవకాశాలున్న మంచి నాయకులను ఎంపిక చేసుకోవాలి. రాత్రింబవళ్లు ప్రజల కోసం పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసెలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీల హామీల అమలు తీరుపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయుటపై చర్చ ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో డిసెంబర్ 7 తేదీన మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించింది అని,కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 7 లక్షల కోట్లకు పైగా అప్పులు 49 వేల కోట్ల బకాయిలు భారంగా మోపినా, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను నెరవేస్తామని అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ క్రమశిక్షణతో ఆదాయ వనరులను సమకూర్చుకుంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీల అమలుపై వెంటనే దృష్టి సారించింది అని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 9న 6 గ్యారెంటీల అమలును ప్రారంభించారు ,మొదటి గ్యారెంటీగా మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. జూన్ నెలాఖరు వరకు 62 కోట్ల 12 లక్షల మంది మహిళలకు గాను 2వేల143 కోట్ల 83 లక్షల రూపాయల విలువైన ప్రయాణం చేశారు.రెండవ గ్యారంటీగా మహాలక్ష్మి కింద 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ చేపట్టారు 39 లక్షల 58 వేల మంది వినియోగదారులకు 168 కోట్ల 17 లక్షల వ్యయం చేశారు. మూడవ గ్యారెంటీగా గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశారు. అందులో 45 లక్షల 92 వేల 984 మంది వినియోగదారులకు 1 కోటి 79 లక్షల 20 వేల 417 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేసి 640 కోట్ల 42 లక్షలు ఖర్చు చేయడం జరిగినది. నాలుగో గ్యారెంటీ కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్చి 9వ తేదీన మార్గదర్శకాలు విడుదల చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మార్చి 11 2024న భద్రాచలంలో ప్రారంభించారు, ఈ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందించనుంది. సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. తొలి విడతలో మొత్తం 4లక్షల16వేల ఇండ్లను నిర్మించనుంది, మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది, దసరా నాటికి ఇండ్ల మంజూరికి చర్యలు తీసుకుంటున్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వం వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది. అనారోగ్యాలు ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలై చికిత్స వ్యయంతో ఆర్థికంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకు సి ఎం ఆర్ఎఫ్ చెక్కులను వేగంగా అందజేస్తూ 84 వేల మందికి 238 కోట్ల విలువైన చెక్కులను అందజేసారు. చికిత్స వ్యయం బాధితులపై పడకుండా ఉండేందుకు ఆస్పత్రుల్లో చేరే ముందే ఎల్ఓసిలు అందజేస్తూ నీమ్స్ తో సహా ఇతర ఆసుపత్రులలో చేరిన వారికి 125 కోట్ల విలువైన 7వేల150 ఎల్వోసీలు అందజేశారు. సిఆర్ఆర్ క్రింద16 కోట్ల 67 లక్షల 52 వేల రూపాయలు మరియు ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద 3 కోట్ల 13 లక్షల 10 వేలు వివిధ అభివృద్ధి పనుల మంజూరికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. సీఎంఆర్ ద్వారా ఇప్పటివరకు 655 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 8 లక్షల 85వేల రూపాయలు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఎల్ఓసిల ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 56 మంది లబ్ధిదారులకు ఒక కోటి 40 లక్షల 45వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 952 మంది లబ్ధిదారులకు 9 కోట్ల 53 లక్షల 10వేల 432 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ 7 నెలల కాలంలో మొత్తం నియోజకవర్గంలో 42 కోట్ల 83 లక్షల 2వేల 432 రూపాయలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగింది.నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించుటకు వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో చేపట్టబోవుచున్నాము, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాను.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో యువతి యువకులకు ముఖ్యంగా మహిళలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాను.

**-విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టినది.**

ప్రతి పాఠశాలలో తలుపులు కిటికీలు బాగు చేయడం రంగులు వేయడం మరుగుదొడ్లు వంటగదుల మరమ్మతులు చేపట్టినది అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి అని అన్నారు. పాఠశాలల్లో ఈ పనులకు 685 కోట్ల 68 లక్షల వ్యయం అంచనావేసి అందులో 223 కోట్ల 57 లక్షల విడుదల చేశారు, 25 వేల171 పాఠశాలలో పనులు ప్రారంభించగా 14 వేల136 పాఠశాలల్లో పనులు పూర్తి అయినాయి. పంట పెట్టుబడులకు రైతులు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా చూసేందుకు రైతు భరోసా కింద 69 లక్షల 86 వేల ఐదు వందల పంతొమ్మిది మంది రైతులకు 7వేల 625 కోట్ల ఆర్థిక సహాయం అందజేశారు. స్వయం సహాయక సబుగాల ఉత్పత్తుల మార్కెటింగ్ కు ఓ.ఆర్.ఆర్ పరిధిలో 25 ఎకరాల స్థలంలో వసతి కాంప్లెక్స్ ఏర్పాటు. వచ్చే ఐదేళ్ళలో స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు 15 అంశాలతో కూడిన మహిళా శక్తి ప్రత్యేక పథకం ఏరాటు స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల కింద 350 కోట్లు చెల్లించారు. స్వయం సహాయక సంఘాల్లోని 53 లక్షల 91 వేల మంది మహిళలకు 50 కోట్లతో ఒక్కొక్కరికి 10 లక్షల ప్రమాద బీమా అమలు చేయడం జరుగుతున్నది. రైతు రుణమాఫీ కింద తెలంగాణ రాష్ట్రంలోని 24 లక్షల 44 వేల మంది రైతు కుటుంబాలకు 2 లక్షల మేర రుణమాఫీకి 31 వేల కోట్లు వెచ్చించి ఇప్పటివరకు18వేల కోట్లు విడుదల చేశారు. మిగతా 13 వేల కోట్ల రూపాయలు వివిధ కారణాలవల్ల రుణమాఫి కాకుండా పెండింగ్ లో ఉన్న రైతులకు రైతు సమస్యలు పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని అధికారులకు ఆదేశాలు చేయడం జరిగిందన్నారు. మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేసి మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది.నిరుద్యోగులకు ఒక విశ్వాసం కల్పించే ప్రయత్నం చేశారు. ప్రతీ నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకున్నాం, అని అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వబోతున్నాం.బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది.

**-నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టిన, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చ**

తనపై నమ్మకంతో పరకాల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తేవాలని,తనపై నమ్మకంతో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన పరకాల నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోవాలని అన్నారు. పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తన మార్క్ చూపించుకోవాలనే తపన తప్ప నాకు ఏ స్వార్థము లేదు శాసన సభ్యులుగా గెలిచినప్పటి నుండి పరకాల నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పనిచేస్తున్నాను. అందుకు తాను నిత్యం ప్రజలతో ఉంటూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నియోజకవర్గంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నాను. శాసనసభ్యుడిగా తాను గెలిచిన10 నెలలలో పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల సుమారు 3 నెలలు వృధాగా పోగా మిగిలిన ఈ 7 నెలల కాలంలో నియోజకవర్గాన్ని ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయా అనే బాధ ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేశవ నగర్ మరియు గౌలిదొడ్డి లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**-పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**
**-పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**





శేరిలింగంపల్లి తరంగాలు
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ కేశవనగర్ మరియు గౌలిదొడ్డి లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్కు వారు సూచించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి, శేఖర్,బాలకృష్ణ, హనుమంతు, గణేష్,సుమన్ ప్రసాద్,శ్రీను, స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ సిటీ వెళ్లే రహదారిలో నిత్యం ట్రాఫిక్ జాంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

**-100 ఫీట్ల రోడ్డును ఏర్పాటు చేసుకున్నట్లయితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది**





కూకట్ పల్లి తరంగాలు
ట్రాఫిక్ సమస్యలతో ప్రతిరోజు ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఐడియల్ కంపెనీ వాళ్ళు రోడ్డు విస్తరణ పనులను అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కైతలాపూర్ నుండి హైటెక్ సిటీ వెళ్లే రహదారి రోడ్డు విస్తరణ కోసం మట్టంవారి సహాయంతో జిహెచ్ఎంసి అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైటెక్ సిటీ వెళ్లే రహదారిలో నిత్యం ట్రాఫిక్ జాంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు విస్తరణ చేయాలని మట్టం వారి సహాయంతో 100 ఫీట్ల రోడ్డును ఏర్పాటు చేసుకున్నట్లయితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని ఎమ్మెల్యే అన్నారు అందులో భాగంగానే 100 ఫీట్ల రోడ్డును పనులు చేయడానికి గత ప్రభుత్వం 10 కోట్ల రూపాయల మంజూరు చేసింది. వెడల్పు చేయుటకై మఠం వారు జిహెచ్ఎంసి కి కావలసిన స్థలాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. కానీ ఐడియల్ కంపెనీ వారు రోడ్డు వెడల్పు చేయకుండా అడ్డుకుంటున్నారని సోమవారం వరకు ఐడియల్ అధికారులు రోడ్డు వెడల్పు పనులకు సహకరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ మాజీ కార్పొరేటర్ బాబురావు మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## జియోతో బీఎస్ఎన్ఎల్ పోటీ పడనుందా? ఇప్పటి వరకు ఎన్ని టవర్లో తెలుసా?




ఇటీవల ఇతర టెలికాం కంపెనీలు తమ టారిఫ్‌లను పెంచిన తర్వాత బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్ బేస్ పెరిగింది. ఈలోగా బీఎస్ఎన్ఎల్ తీసుకున్న చొరవ దాని ప్రజాదరణను పెంచుతుందని భావిస్తున్నారు. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ కూడా పోటీని ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.బీఎస్ఎన్ఎల్ 14,500 అడుగుల ఎత్తులో 4%+% నెట్‌వర్క్‌ను అందించిన సంగతి తెలిసిందే. లడఖ్‌లోని మారుమూల ప్రాంతాలకు నెట్‌వర్క్ చేరుతోంది. ఇటువంటి ప్రాంతాల మధ్య 'కనెక్టివిటీ'ని పెంచుతోంది.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 35,000కు పైగా 4జీ టవర్లను ఏర్పాటు చేసినట్లు కేంద్ర ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.జూన్ 2025 నాటికి లక్ష టవర్లను ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం. ఇందుకు ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. ఈ సంస్థకు ప్రభుత్వం 6000 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. ఈ నెట్‌వర్క్ అరుణాచల్ ప్రదేశ్‌లోని మలాపు నుండి లడఖ్‌లోని ఫోబ్రాంగ్ వరకు విస్తరించి ఉంది.ట్రాయ్ డేటా ప్రకారం, జూలై 2024లో బీఎస్ఎన్ఎల్‌కి 29.4 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్లు వచ్చి చేరారు. ఈ రోజుల్లో ఇతర కంపెనీల కస్టమర్ల సంఖ్య తగ్గింది. జూలై నెల నుండి బీఎస్ఎన్ఎల్ చందాదారుల సంఖ్య క్రమంగా పెరగడం ప్రారంభమైంది. జూలై మొదటి 15 రోజుల్లో 15 లక్షల మందికి పైగా బీఎస్ఎన్ఎల్ కనెక్షన్ తీసుకున్నారని అధికారులు చెబుతున్నారు. అప్పటి నుండి సంస్థ అభివృద్ధి చెందడం ప్రారంభించింది.

## భారీగా పెరిగిన చమురు కంపెనీల ఆదాయం.. సామాన్యులకు ఊరట కలిగించేరేమీ..?!

దేశానికి చెందిన చమురు కంపెనీల లాభం భారీగా పెరిగింది. మార్చి నుంచి పెట్రోల్‌పై లీటర్‌కు రూ.15, డీజిల్‌పై రూ.12 లాభం వస్తున్నది. ఈ సమయంలో ముడి చమురు బ్యారెల్‌కు 84 డాలర్ల నుంచి 72 డాలర్ల దిగువకు చేరింది. వాస్తవానికి కంపెనీలు ధరలను తగ్గించి ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు చాలా అవకాశం ఉన్నది. ముడి చమురు ధర బ్యారెల్‌కు 71.31 డాలర్లకు చేరింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పడుతుండగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రూ.60వేలకోట్ల దిగుమతి బిల్లు ఆదా కానున్నది. అయినా ధరలను తగ్గించేందుకు ఆసక్తి చూపడం లేదు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు కావాలంటే లాభాలు ఇవ్వొచ్చుని.. చాలాకాలంగా ధరలు స్థిరంగా ఉంటున్నాయని ఐసీఆర్ఏ నివేదిక పేర్కొంటున్నది. ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ నివేదిక ప్రకారం.. మార్చి నుంచి క్రూడ్ ధర 12శాతం పతనమైంది.సౌదీ అరేబియా ధరలను తగ్గించేందుకు సిద్ధమవుతోందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో రాబోయే కాలంలో ధరలు మరింత తగ్గే




అవకాశం ఉంది. దేశీయ ఆయిల్ కంపెనీల లాభాలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. క్రూడాయిల్ బ్యారెల్‌కు డాలర్ తగ్గితే భారత్‌కు దిగుమతి బిల్లులపై వార్షికంగా రూ.13వేలకోట్లు ఆదా అవుతుంది. ఆర్థిక సర్వే 2024 ఈ ఆర్థిక సంవత్సరంలో ముడి చమురు సగటు ధర బ్యారెల్‌కు 84 డాలర్లుగా ఉండవచ్చని అంచనా వేసింది. అయితే, ప్రస్తుతం బ్యారెల్‌కు 70 నుంచి 75 డాలర్ల మధ్య పలుకుతున్నది. ఇదే సమయంలో ధరలను స్థిరీకరించినట్లయితే ఈ ఆర్థిక సంవత్సరంలో భారత్ మరింత బిల్లును మరింత ఆదా చేయగలదని నిపుణులు పేర్కొంటున్నారు. ఫలితంగా ద్రవ్యోల్బణం తగ్గుతుందని.. పెట్టుబడులకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. దేశానికి చెందిన ప్రధాన మూడు చమురు కంపెనీలు భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సంస్థలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.81వేలకోట్ల లాభాన్ని ఆర్జించాయి. ఇందులో ఇండియన్ ఆయిల్ రూ.39,619 కోట్లు, భారత్ పెట్రోలియం రూ.26,673 కోట్లు, హిందుస్థాన్ పెట్రోలియం రూ.14,694 కోట్లు వెనుకేసుకున్నాయి.

## భారత మార్కెట్లోకి రోల్స్ రాయిస్ కలినాన్ సిరీస్-2

**-ప్రారంభ ధర రూ.10.50 కోట్లు**

అల్ట్రా లగ్జరీ కార్ల దిగ్గజం రోల్స్ రాయిస్.. భారత మార్కెట్లోకి కలినాన్ సిరీస్-2 కార్లను తీసుకువచ్చింది. రెండు కొత్త వేరియంట్లలో కలినాన్ సిరీస్ 2, బ్లాక్ బ్యాడ్జ్ కలినాన్ సిరీస్ 2 పేరుతో వీటిని విడుదల చేసింది. ఈ కార్ల ప్రారంభ ధరలు వరుసగా రూ.10.50 కోట్లు, రూ.12.25 కోట్లు (ఎక్స్‌షోరూమ్)గా ఉన్నాయి. 6.75 లీటర్ వీ12 ఇంజన్‌తో కూడిన ఈ సూపర్ లగ్జరీ ఎస్‌యూవీ కార్ల డెలివరీలు ఈ ఏడాది చివరి (క్యూ4)లో ప్రారంభించనున్నట్లు రోల్స్ రాయిస్ వెల్లడించింది.



ఆసియా పసిఫిక్ రీజియన్‌లో రోల్స్ రాయిసకు భారత్ ఎంతో కీలకమైన మార్కెట్ ఉందని, దీంతో ఈ మోడల్స్‌ను ఇక్కడ విడుదల చేసినట్లు రోల్స్ రాయిస్ మోటార్ కార్స్ రీజినల్ డైరెక్టర్ ఇరేన్ నిక్కిన్ తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో రోల్స్ రాయిస్ కార్లను కొనుగోలు చేసిన వారిలో 90 శాతం మంది సొంతంగా డ్రైవింగ్ చేసుకుంటూ వెళుతుండగా కేవలం పది శాతం మంది మాత్రమే డ్రైవర్ సేవలు పొందుతున్నారని ఇరేన్ చెప్పారు. కాగా 2010లో తమ కార్లను కొనుగోలు చేసే వారి సగటు వయసు 56 ఏళ్లుగా ఉండగా ప్రస్తుతం ఇది 43 సంవత్సరాలకు తగ్గిందని తెలిపారు.

## లివింగ్‌స్టోన్ ఊచకోత.. ఒకే ఓవర్‌లో 28 రన్స్

ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ లియాన్ లివింగ్ స్టోన్ ఊచకోత చూపించాడు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ వేసిన ఓవర్లో లివింగ్‌స్టోన్ 28 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన వన్డే మ్యాచ్‌లో 39వ ఓవర్‌లో స్టార్క్ వేసిన ఓవర్‌లో లివింగ్‌స్టోన్ నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. అందులో వరుసగా మూడు సిక్సర్లు కూడా ఉన్నాయి. వన్డే క్రికెట్‌లో ఏ ఆస్ట్రేలియన్ బౌలర్ ఇన్ని పరుగులు సమర్పించలేదు. ఇంతకుముందు సైమన్ డేవిస్, క్రెయిగ్ మెక్‌డెర్మాట్, జేవియర్ డోహెర్టీ, ఆడమ్ జంపా, కామెరాన్ గ్రీన్ అత్యధికంగా ఒక ఓవర్‌లో 26 పరుగులు ఇచ్చారు. 27 బంతుల్లో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 62 పరుగులతో లివింగ్‌స్టోన్ అజేయ ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్ 39 ఓవర్లలో ఐదు వికెట్లకు 312 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. బెన్ డకెట్ 62 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 63



పరుగులు, కెప్టెన్ హ్యారీ బ్రూక్ 58 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో 87 పరుగులు, జామీ స్మిత్ 28 బంతుల్లో 1 సాయంతో 39 పరుగులు చేశారు. కాగా.. ఆస్ట్రేలియా బౌలింగ్‌లో ఆడమ్ జంపా 66 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. స్టార్క్ ఎనిమిది ఓవర్లలో 70 పరుగులు ఇచ్చాడు. ఇదిలా ఉంటే.. మిచెల్ మార్ష్, మ్యాక్స్‌వెల్, హేజిల్‌వుడ్‌లకు తలో వికెట్ పడగొట్టారు. 313 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. 24.4 ఓవర్లలో 126 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఇంగ్లండ్ 186 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఏడుగురు బ్యాటర్లు రెండంకెల స్కోరును నమోదు చేయలేకపోయారు. స్టీవ్ స్మిత్ (5), జోష్ ఇంగ్లిస్ (8), మార్నస్ లాబుషాగ్నే (4), గ్లెన్ మాక్స్‌వెల్ (2), స్టార్క్ (3లి) ఉన్నారు. కెప్టెన్ మార్ష్ 28, ట్రావిస్ హెడ్ 34 పరుగులు చేశారు. వీరిద్దరూ జట్టుకు శుభారంభం అందించి 52 బంతుల్లో 68 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే హెడ్ ఔట్ అయిన వెంటనే ఆస్ట్రేలియన్ జట్టు కుప్పకూలింది. ఇంగ్లండ్ తరఫున మాథ్యూ పాట్స్ నాలుగు వికెట్లు తీయగా, బ్రైడన్ కార్సే మూడు, జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు తీశారు. ఆదిల్ రషీద్‌కి ఒక వికెట్ దక్కింది. ప్రస్తుతం సిరీస్ 2-2తో సమంగా ఉంది.

## సడన్‌గా మైదానం నుంచి హెూటల్ చేరిన భారత్ జట్టు

గ్రీన్ పార్క్ స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో ఇప్పటి వరకు పెద్దగా ఆట ముందుకు సాగలేదు. మొదటి రోజు ఆటలో వర్షం కారణంగా మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా 35 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. అదే సమయంలో, ఆట రెండవ రోజు కూడా వర్షం ఆధిపత్యం కొనసాగించింది. కాన్పూర్‌లో శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీని కారణంగా ఆట ఇంకా మొదలుకాలేదు. ఇదిలా ఉంటే టీమిండియాకు సంబంధించిన ఓ పెద్ద వార్త బయటకు వచ్చింది. కాన్పూర్‌లో ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రెండో రోజు ఆటలో ఆటగాళ్లు వార్మప్‌కు కూడా మైదానంలోకి రాలేకపోయారు. రెండు జట్లూ తమ డ్రెస్సింగ్ రూమ్‌లలో మాత్రమే కనిపించాయి. ఇదిలా ఉండగా వర్షం కారణంగా రెండో రోజు ఆట ఆలస్యంగా ప్రారంభం కావడంతో





భారత్, బంగ్లాదేశ్ జట్లు రెండూ హెూటల్‌కు చేరుకున్నట్లు వస్తున్నాయి. వాస్తవానికి, నేల ఇప్పటికీ కవర్లతో కప్పబడి ఉంది. వాతావరణం కూడా బాగోలేదు. ఇటువంటి పరిస్థితిలో, ఈ రోజు ఆట ప్రారంభమయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని, అందుకే ఇరు జట్లు ఈ నిర్ణయం తీసుకున్నాయని నమ్ముతున్నారు. మొదటి రోజు కూడా వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. మైదానం తడిగా ఉండడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్ తొలి సెషన్‌లో 26 ఓవర్లు బౌల్ అయ్యాయి. ఆ తర్వాత రెండో సెషన్ కూడా 15 నిమిషాల ఆలస్యంతో ప్రారంభమైంది. అయితే, రెండో సెషన్‌లో కేవలం 9 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. ఆ తర్వాత వెలుతురు సరిగా లేకపోవడంతో ఆటను నిలిపివేయాల్సి వచ్చింది. మ్యాచ్ ఆగిపోయిన తర్వాత భారీ వర్షం కారణంగా ఆరోజు ఆట రద్దయింది. అంటే రోజంతా మొత్తం 35 ఓవర్లు మాత్రమే ఆడగలిగారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 35 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. మోమినుల్ హక్ 40 పరుగులతో క్రీజులో ఉన్నాడు. అదే సమయంలో, ముష్ఫికర్ రహీమ్ కూడా 13 బంతుల్లో 6 పరుగులు చేసి నాటౌట్‌గా వెనుదిరిగాడు. మరోవైపు, తొలి రోజు ఆటలో భారత్‌కు అత్యంత విజయవంతమైన బౌలర్‌గా ఆకాశ్ దీప్ నిలిచాడు. 10 ఓవర్లలో 34 పరుగులు మాత్రమే ఇచ్చి ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లను బలిపశువులను చేశాడు. దీని తర్వాత రవిచంద్రన్ అశ్విన్ మూడో వికెట్‌ను అందించాడు.

# స్పోర్ట్స్

## రెండోరోజు ఆట వర్షార్పణం...

భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో రెండో మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట వర్షం కారణంగా ఒక్క బంతి కూడా వేయకుండానే రద్దయింది. తొమ్మిదేళ్ల



తర్వాత ఇండియాలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఉదయం తేలికపాటి చినుకులు పడి.. ఆ తర్వాత భారీ వర్షం కురిసింది. దీంతో.. రెండవ రోజు గ్రీన్ పార్క్ స్టేడియంలో ఆట జరగలేదు. మొదటి రోజు కూడా వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. 35 ఓవర్ల ఆట తరువాత.. వర్షం కారణంగా ఆట రద్దు చేశారు. అంతకుముందు.. 2015లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో రోజంతా ఆడలేని పరిస్థితి ఏర్పడింది. 2015లో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో వర్షం కారణంగా మ్యాచ్ డ్రా అయింది. బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్.. ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 59 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 214 పరుగులు చేసింది. భారత్ 22 ఓవర్లలో 80 పరుగులు చేసినప్పటికీ ఆ తర్వాత మ్యాచ్ డ్రాగా ప్రకటించాల్సి వచ్చింది. ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ మ్యాచ్ విషయానికొస్తే.. రెండవ రోజు 11:15 గంటలకు వర్షం ఆగిపోయినప్పుడు గ్రౌండ్స్‌మెన్ మూడు సూపర్ సాపర్లను ప్రయోగించారు. వెలుతురు కూడా స్పష్టంగా లేదు.. దీంతో అధికారికంగా 2:15కి గేమ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. వాతావరణ శాఖ ప్రకారం.. ఆదివారం కూడా వర్షం పడే అవకాశం ఉంది. అయితే సోమ, మంగళవారాల్లో ఆకాశం నిర్మలంగా ఉంటుందని పేర్కొంది. ఈ క్రమంలో.. మ్యాచ్ డ్రా అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తొలి రోజు వర్షం కారణంగా బంగ్లాదేశ్ 35 ఓవర్లు మాత్రమే ముగిసే సమయానికి మూడు వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. భారత ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ బంగ్లాదేశ్ ఓపెనర్లు జకీర్ హసన్, షాద్మాన్ ఇస్లాంలను అవుట్ చేయగా.. రవిచంద్రన్ అశ్విన్ కెప్టెన్ నజ్ముల్ హెుస్సేన్ శాంటో వికెట్ తీశాడు. తొలి టెస్టులో 280 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది.

# వేరే కోణంలో చూడొద్దు ప్లీజ్..



డేటింగ్ యాప్‌లో సెలబ్రిటీల పేర్లు ప్రస్తుతం బీటౌన్‌లో చర్చనీయాంశం అయ్యింది. ఈ పేర్లలో బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు కూడా ఉండటంతో.. ఈ వ్యవహారంపై ఊర్వశీ స్పందించింది. 'కేవలం మేం మాట్లాడుకోవడం కోసమే ఈ యాప్‌లో లాగిన్ అయ్యాం. ఇందులో నాతోపాటు హృతిక్, ఆదిత్యరాయ్.. ఇలా చాలామంది పేర్లున్నాయి. సమయం దొరికినప్పుడల్లా ఈ యాప్ ద్వారా మాట్లాడుకుంటూ ఉంటాం. లీజర్ టైమ్‌లో ఒకరికొకరం రిక్వెస్టులు పెట్టుకుంటాం. దయచేసి దీన్ని వేరే కోణంలో చూడొద్దు. ప్లీజ్..' అంటూ రిక్వెస్ట్ చేసింది ఊర్వశీ రౌతేలా. ప్రస్తుతం ఈ అందాలభామ టాలీవుడ్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. బాలకృష్ణ హీరోగా కేఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రంలో ఊర్వశి కీలక పాత్ర పోషిస్తున్నది. ఈ సినిమా గురించి ఇటీవల మాట్లాడుతూ 'బలమైన కథతో రూపొందుతోన్న చిత్రమిది. ఇందులో నా పాత్ర కొత్తగా ఉంటుంది. బాలయ్యసార్‌తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఆయన గొప్ప నటుడు మాత్రమే కాదు, మంచి వ్యక్తి కూడా. టాలీవుడ్ వాతావరణం నాకెంతో నచ్చింది. ఇక్కడ మరిన్ని సినిమాలు చేయాలని ఉంది' అంటూ చెప్పుకొచ్చింది ఊర్వశీ రౌతేలా.



# దేవరలో జాన్వీ నటనకు బాయ్‌ఫ్రెండ్ ఫిదా

ఎన్టీఆర్- జాన్వీకపూర్ జంటగా నటించిన చిత్రం 'దేవర' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని జాన్వీకపూర్ బాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహారియా వీక్షించారు. జాన్వీ యాక్టింగ్‌కు ఆయన ఫిదా అయ్యారు. ఆమె స్క్రీన్ ప్రజెన్స్‌కు మైమరిచిపోయారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫొటో షేర్ చేసిన ఆయన.. 'నేనేమైనా కలలో ఉన్నానా?' అని కామెంట్ చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. మీ రిలేషన్ గురించి త్వరగా అనౌన్స్ చేయండి అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్‌కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ డేటింగ్‌లో ఉన్నట్లు ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బీటౌన్‌లో జరిగే పార్టీలు, తిరుమలకు కలిసి వెళ్లి రావడంతో ఈ ప్రచారం జోరందుకుంది. 'మైదాన్' ప్రమోషన్స్‌లో అతడి నిక్‌నేమ్‌తో కూడిన నెక్లెస్‌ను జాన్వీ ధరించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో.. 'మీ స్పీడ్ డయిల్ లిస్ట్‌లో ఎవరి నంబర్లు ఉంటాయి?' అని హోస్ట్ ప్రశ్నించగా తన తండ్రి, చెల్లి, శిఖర్ పేరు చెప్పారు జాన్వీ. ఫ్లోలో ఆమె ఆ పేరు చెప్పడంతో వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు. 'దేవర' విషయానికి వస్తే.. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తెరకెక్కించిన యాక్షన్ డ్రామా ఇది. జాన్వీకపూర్ కథానాయిక. ఇందులో ఆమె తంగం పాత్రలో కనిపించారు. సైఫ్ అలీఖాన్

# వరుస సినిమాలతో క్షణం తీరిక లేదంటున్న సౌత్ క్వీన్ త్రిష




బిజీగా ఉండటం ఎలా? అని స్పెషల్ క్లాసులు తీసుకోవడానికి ఖాళీ చేసుకోవడం ఎలాగో తెలియక సతమతమవుతున్నారు మేడమ్ త్రిష. అంత బిజీగా ఉన్నారామె. ఒక స్టార్‌తో ఒక సినిమా చేయడానికి హీరోయిన్లు కలలు కంటున్న ఈ సమయంలో ఒకే స్టార్‌తో రెండు మూడు సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. ఆమె ఫిల్మోగ్రఫీ లిస్టు చూసిన వారికి కళ్లు తిరిగినంత పనవుతోంది..20 ఏళ్లకు ముందు ఓ అమ్మాయి అందంగా ఉందంటే అది సహజం అనుకోవచ్చు. 20 ఏళ్లుగా అందంగా కనిపిస్తోందంటే మెయింటెనెన్స్ అనుకోవచ్చు. కానీ 20 ఏళ్ల తర్వాత 20 ఏళ్ల అమ్మాయిలకు కూడా పోటీ ఇస్తోందంటే.. ఆమె తెచ్చుకున్న వరం అనుకోవాలి. ఆమె చేస్తున్న హార్డ్ వర్క్ అనుకోవాలి అంటూ త్రిష గురించి విజయ్ చెప్పిన మాటలు అక్షర సత్యాలంటున్నారు అభిమానులు.విజయ్‌తో బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో కనిపిస్తున్నారు త్రిష. జస్ట్ విజయ్‌తోనే కాదు, అజిత్ హీరోగా నటిస్తున్న రెండు సినిమాల్లోనూ ఆమే నాయిక. విడాముయర్చి, గుడ్ బ్యాడ్ అగ్లీలో అజిత్ పక్కన ఆమె ఎలా ఉంటారోనని ఊహించుకుంటున్నారు ఫ్యాన్స్.తమిళంలోనే కాదు.. మలయాళంలోనూ చేతినిండా సినిమాలున్నాయి సౌత్ క్వీన్ త్రిషకి. పొన్నియిన్ సెల్వన్ తర్వాత మణిరత్నం కాంపౌండ్‌లో చేస్తున్న థగ్‌లైఫ్ కోసం ఆడియన్స్ తో పాటు ఆమె కూడా ఇష్టంగానే వెయిట్ చేస్తున్నారట. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ భామ ఇప్పుడు తన లేటెస్ట్ ప్రాజెక్టుల గురించి కూడా బ్యాక్ టు బ్యాక్ షేర్ చేస్తున్నారు.



# ధూమ్ 4'లో విలన్‌గా రణ్‌బీర్ కపూర్.?

బాలీవుడ్ బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ ధూమ్ 4 సినిమాకు విలన్‌లు దొరికినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ధూమ్ ఫ్రాంచైజీలో మూడు సినిమాలు రాగా.. బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. అయితే నాలుగో పార్ట్ ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఇన్ని రోజులు ధూమ్ 4 సినిమాలో విలన్‌గా కోలీవుడ్ నటుడు సూర్య నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలకు చెక్ పెడుతూ.. బాలీవుడ్ నుంచి క్రేజీ కాంబో బయటకు వచ్చింది. ఈ సినిమాలో విలన్స్‌గా బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌తో పాటు రణ్‌బీర్ కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది.ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆదిత్య చోప్రా రణ్‌బీర్ కపూర్‌ను సంప్రదించగా.. రణ్‌బీర్ ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్ పండగా అని చెప్పుకోవచ్చు. యానిమల్ తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో రణ్‌బీర్ కనిపించబోతున్నాడు. మరోవైపు షారుఖ్ కూడా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటివరకు ధూమ్ ఫ్రాంచైజీ నుంచి మూడు సినిమాలు రాగా మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇక ఈ సినిమాలల్లో హీరోల కంటే విలన్‌లకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుదన్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్‌లో జాన్ అబ్రహాం విలన్‌గా నటించగా.. ధూమ్ 2లో హృతిక్ రోషన్ విలన్‌గా నటించి మెప్పించాడు. ఒక థర్డ్ పార్ట్‌లో అయితే బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ నటించి రూ.500 కోట్లకు వసుళ్లను సాధించాడు. అయితే ఈ మూడు పార్ట్‌లలో అభిషేక్ బచ్చన్ హీరోగా నటించి అలరించాడు. యష్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రాబోతున్న ఈ సినిమాకు కూడా ఫస్ట్ మూడు పార్ట్‌లకు కథను అందించిన ఆదిత్య చోప్రానే 'ధూమ్ 4'కు కూడా కథను అందించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# తొలిరోజే దేవర కలెక్షన్లు హిట్టు



ఆర్‌ఆర్‌ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నందమూరి తారక రామరావు హీరోగా వచ్చిన చిత్రం దేవర. సోలో హీరోగా ఎన్టీఆర్ నుంచి ఆరేళ్ల తర్వాత వచ్చిన సినిమా.. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన నాలుగో సినిమా.. ఎన్టీఆర్- కొరటాల కాంబినేషన్ లో వచ్చిన రెండో సినిమా.. శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తెలుగు తెరకు పరిచయమైన సినిమా.. ఓవర్సీస్‌లో ప్రీసేల్‌లో అత్యంత వేగంగా మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన తొలి సినిమా.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, భారీ అంచనాలు మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దేవర' మొదటిరోజే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. దీంతో ప్రభాస్ ఆదిపురుష్ పేరిటా ఉన్న (రూ.140 కోట్ల) రికార్డును బద్దలు కొట్టింది. ఇకపోతే ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది హైయెస్ట్ కలెక్షన్లు అని చెప్పుకోవచ్చు. ఇక రానున్న రెండు రోజులు వీకేండ్‌తో పాటు దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక డే1 అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాలలో చూసుకుంటే దేవర ఐదో స్థానంలో ఉంది. రూ. 223 కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి (రూ.217 కోట్లు) మూడో స్థానంలో కల్కి (రూ.180 కోట్లు) నాలుగో స్థానంలో సలార్ (రూ.178 కోట్లు) ఉన్నాయి.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com